నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం | సెప్టెంబర్ 05, 2023 | www.navatelangana.com

ప్రజా సమస్యలను పరిష్కరించాలి : అనుసూర్ రషీద్



నవతెలంగాణ-వరంగల్

ప్రజా సమస్యలను పరిష్కరించాలని వరంగల్ మహా నగరపాలకసంస్థ అదనపు కమిషనర్ అనిసూర్ రషీద్ అన్నారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన వినతిదారుల నుండి 55 వినతులను స్వీకరించారు. అనంతరం ఫిర్యాదులను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివ రాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 8, హెల్త్, సానిటేషన్ 6, ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ)12, టౌన్ ప్లానిం గ్ 29, ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్ఓ పాపయ్య, ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, జే హెచ్ ఓ రమేష్, బయా లజీస్ట్ మాధవ రెడ్డి,డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, కృష్ణారెడ్డి,హెచ్ఓ రమేష్, టీపీఆర్ఓ రాజేష్ కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 11న మహా ధర్నను జయప్రదం చేయాలి

సీఐటీయూ నాయకులు ఉప్పలయ్య



నవతెలంగాణ-వరంగల్

సెప్టెంబర్ 11మహాధర్నను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు ఉప్పలయ్య అన్నారు. సోమవారం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణంలో ధర్నా పిలుపులో భాగంగానే సోమ వారం హనుమకొండలోని 49,59,60, డివిజన్లో టి ఎమ్మార్పీఎస్ నాయకులు, బొట్ల బిక్షపతి, మున్నంగి రఘు, వేల్పూర్ ధర్మరాజు, బరుపట్ల మహేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు బాబు, కోసరాజేష్, మున్సిపల్ డివిజన్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈలోపే కార్మికుల సమ స్యలు నగర కమిషనర్ పరిధిలోని సమస్యలు వెంటనే పరిష్కరించాలని, సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని, ముందుగానే నగర మున్సి పల్ అదనపు కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఉపాధ్యాయుల అసంతృప్తి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలపై తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల వారంతా తీవ్ర అసంతృప్తితో వున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎనిమిదేండ్ల సుధీర్ఘకాలం అనంతరం టీచర్ల పదోన్నతులు ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం గమనార్హం. 2015లో పదోన్నతులు ఇచ్చాక నేటి వరకు ప్రభుత్వం పట్టించుకోలేదు. 2018లో బదిలీలు జరిగాక మళ్లీ ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ చేపట్టలేదు. 31 జీవో ప్రకారం ఉపాధ్యాయులను ఆయా జిల్లాలకు కేటాయించారు. ఉపాధ్యాయుల సాధారణ బదిలీలు జరగక ఐదేళ్లగడిచాయి. దీంతో సహజంగానే ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. పలు సందర్భాల్లో పదోన్నతులు, బదిలీలు వుంటాయని లీకులు ఇచ్చినా, అమలు చేయలేదు. దీంతో రాష్ట్రప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసేవరకు నమ్మని దుస్థితి నెలకొంది. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతులు, బదిలీలు చేపట్టడంతో ఉపాధ్యాయ వర్గాలు ఊపిరిపీల్చుకున్నాయి.

ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయడంతో షెడ్యూల్‌లో భాగంగా పదోన్నతులు, బదిలీలకు దరఖాస్తు చేయడంలో నిమగ్నమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంవత్సరం నష్టపోకుండా చేపట్టాల్సిన పదోన్నతులు, బదిలీల ప్రక్రియను విద్యాసంవత్సరం మధ్యలో అర్థాంతరంగా చేపట్టడం పట్ల సర్వత్రా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలల్లో సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయడానికి ఉపాధ్యాయులు ప్రయత్నిస్తున్న క్రమంలో పదోన్నతులు, బదిలీలు చేపట్టడం విద్యాసంవత్సరానికి ఆటంకంగానే పరిణమించే అవకాశం లేకపోలేదు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారు. ఉద్యోగ జెఏసిలో ఉపాధ్యాయ సంఘాలు క్రియాశీలక పాత్ర పోషించాయి. ఈ క్రమంలో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో బరిలోకి దిగిన అభ్యర్థులను ఉపాధ్యాయులు తిరస్కరించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్షపూరితంగా వ్యవహరించడం ప్రారంభించిందని రాజకీయ పరిశీలకులు సైతం వ్యాఖ్యానించడం గమనార్హం.

రాజకీయ కోణంలోనే..

ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీల ప్రక్రియను రాష్ట్రప్రభుత్వం రాజకీయ కోణంలోనే చేపట్టిందన్న అభిప్రాయాలు లేకపోలేదు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో నిలబడ్డ అభ్యర్థులు ఎన్నికల్లో ఓటమి చెందిన క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకొని పలు విధాన నిర్ణయాలు తీసుకున్న విషయం విదితమే. ప్రజల్లో ఉపాధ్యాయ వృత్తిని చులకన చేసి మాట్లాడడం ప్రభుత్వంలో పరిపాటిగా మారింది. సీఎం నుండి కింది స్థాయి వరకు ఉపాధ్యాయుల పట్ల చేసిన వ్యాఖ్యలు ఉపాధ్యాయులను మనస్తాపానికి గురి చేసింది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఉపాధ్యాయ వర్గాలకు మింగుడుపడలేదు.

శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో దూరమైన ఉపాధ్యాయ వర్గాలను దగ్గరకు తీసుకురావడంలో భాగంగానే పదోన్నతులు, బదిలీల ప్రక్రియ చేపట్టారనే ప్రచారం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదోన్నతులు, బదిలీల ప్రక్రియ అక్టోబర్ నెల 19వ తేదీ నాటికి ముగియనుంది. సెప్టెంబర్ 1వ తేదీ నాటికి 5 ఏళ్ల సర్వీసు పూర్తి చేసిన గెజిటెడ్ హెడ్ మాస్టర్‌లకు బదిలీ తప్పనిసరి. 8 ఏండ్లు ఒకే స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సైతం బదిలీ తప్పనిసరి. సెప్టెంబర్ 1వ తేదీ నుండి మూడేళ్లలోపు పదవీ విరమణ చేయనున్న హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు బదిలీలుండవు. కనీసం రెండేళ్లు ఒకేచోట పనిచేస్తున్న హెచ్ఎంలు, టీచర్లు బదిలీలకు దరఖాస్తు చేసుకోవచ్చు. సెప్టెంబర్ 17-19 వరకు స్కూల్ అసిస్టెంట్లకు పిజిహెచ్‌ల పదోన్నతులు ఇవ్వనున్నారు. 20-21 తేదీలలో స్కూల్ అసిస్టెంట్స్ వెబ్ ఆప్షన్స్ స్వీకరిస్తారు. 23-24 తేదీలలో బదిలీ చేస్తారు. 26-28 తేదీలలో ఎస్టీటీలు స్కూల్ అసిస్టెంట్‌ల పదోన్నతులు ఇవ్వనున్నారు. 29వ తేదీ నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు ఎస్టీటిలు వెబ్ ఆప్షన్స్ స్వీకరిస్తారు. 3వ తేదీన బదిలీ చేస్తారు. అక్టోబర్ 5వ తేదీ నుండి 19వ తేదీవరకు అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించనున్నట్లు షెడ్యూల్‌లో పేర్కొన్నారు. దీంతో ఉపాధ్యాయులు ఇంటర్‌నెట్‌ల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు. పదోన్నతులు, బదిలీల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు విద్యాసంవత్సరానికి బ్రేక్ తప్పదు.

డీడీలు కట్టిన అందరికీ గొర్రెల పంపిణీ చేయాలి

జీఎంపీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్




నవతెలంగాణ-వరంగల్

డీడీలు కట్టిన అందరికీ గొర్రెల పంపిణీ చేయాలని జీ ఎం పీఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అన్నారు.గొర్రెల పంపిణీలో ఎమ్మెల్యేల జోక్యం లేకుండా గొర్రెల పంపిణీ చేయాలని,రెండో విడత గొర్రెల పంపిణీ మరింత వేగవంతం చేసి, లబ్ధిదారు లందరికీ గొర్ల పంపిణీ వెంటనే చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీవత్సవ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశం లో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభిస్తారని ఆశతో అప్పు తెచ్చి ఇప్పటివరకు వరంగల్ జిల్లాలో 622 మంది లబ్ధిదారులు గొర్రెల కోసం డీడీలు కట్టి 12 నెలలుగా ఎదురు చూస్తు న్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం గొల్లకురుమ లకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వానికి సూచించారు, రాష్ట్రప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గొర్రెల,మేకల పెంపకం దారుల సొసైటీ ఎన్నికలు నిర్వహించకుండా నిర్లక్ష్యం చేస్తున్నా రని,దాని ద్వారా సొసైటీలు కనుమరుగే అయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు,తక్షణమే సొసైటీ ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, వర్షాకాలం ప్రారంభమై మూడునెలలు దాటుతున్నా ఇప్పటి వరకు మూగ జీవాలకు నట్టల మందులు, గాలికుంటు వ్యాధిటీకాలు,ఇతర మందులు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, తక్షణమే మూగజీవాలకు సరిపడా మందులు అందించాలన్నారు. తదితర డిమాండ్లతో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు నాంచారి కుమారస్వామి, పులిపాటి శ్రీనువాసు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ (ఎం) నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య



నవతెలంగాణ-వరంగల్

సీపీఐ(ఎం) నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని,దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ (ఎం) జిల్లాకార్యదర్శి సీ హెచ్.రంగయ్య అన్నారు. దేశాయిపేట్ చిన్న వడ్డేపల్లి చెరువు శిఖం భూమిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఏడాదిపాటుగా నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు. నిరుపేదలు వేసుకున్న గుడిసెలను గత 4రోజుల క్రితమే ఎలాంటి సమాచారం లేకుండా కూల్చేసి, నిర్బంధాన్ని కొనసాగిస్తున్నారన్నారు. సోమవారం తెల్లవారుజామున ఇంతేజార్‌గంజి పోలీసులు సీపీఐ (ఎం) నాయకు లు కార్యకర్తలను ఇళ్లల్లో సోదాలు చేసి, సీపీఐ (ఎం) పార్టీ జిల్లా కార్యద ర్శివర్గ సభ్యులు సింగార పు బాబు, శాఖ కార్య దర్శులు సురేష్, సుమన్, రమేష్‌లను అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు.ప్రభుత్వం నిరుపేదలకు ఇల్లు ఇస్తామని చెప్పి ఏ ఒక్కరికి ఇవ్వకపోగా ప్రభుత్వ స్థలాల్లో పేదలు గుడిసెలు వేసుకుంటే ఎలాంటి హెచ్చరికలు సమాచారం లేకుండా అక్రమంగా తొలగించడం సరైనది కాదని, ఈ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే పేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇచ్చి నివాస నీడ ఇచ్చి ఆదు కోవాలని, అదేవిధం గా భూకబ్జాదారులు రియల్ ఎస్టేట్ దారుల నుండి ప్రభుత్వ భూముల్ని రక్షించి పేదలకు ఇవ్వాలని, ఆయన అన్నారు.ప్రభుత్వ అధికారులకు ఎన్నివిధాలుగా విన్నపించుకు న్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్లనే ప్రభుత్వ స్థలాలలో నిరుపే దలు గుడిసెలు వేసుకోవడం జరుగుతుందని వారికి అండగా ఉండి ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు అన్యాయంగా ఎలాంటి హెచ్చరిక లేకుండా గుడిసెలు కూల్చేయడంతగదని, అదేవిధంగా పోరా టాలకు అండగా ఉండే సీపీఐ(ఎం) నాయకులను అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేయ డాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని, అరెస్టు చేసిన నాయకులను బే షరతుగా విడుదల చేయాలనిలేనిపక్షంలోఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ముక్కెర రామస్వామి, జిల్లా కమిటీ సభ్యులు మాలోతూ సాగర్, అక్కేపెళ్లియాదగిరి, ఆరూరి కుమార్, రంగరాజు విజయ, చెవుల శ్రీనివాస్, భాషపాక సంగీత, పులిమాటీ శివ, మడిపోజు అనీలు పాల్గొన్నారు.

మాజీ డిప్యూటీ సీఎంతో 'తాటికొండ' మంతనాలు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితుడు, మాజీ డిప్యూటీ సిఎం దామోదర రాజనర్సింహతో బీఆర్ఎస్‌కు చెందిన మాజీ డిప్యూటీ సిఎం డాక్టర్ తాటికొండ రాజయ్య మంతనాలు జరపడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. సోమవారం సాయంత్రం హన్మకొండలోని ఒకహోటల్‌లో జరిగిన ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న దామోదర రాజనర్సింహ, తాటికొండ రాజయ్యలు విడిగాచర్చలు జరపడం ఆసక్తికరంగా మారింది. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పేరు ను సీఎం కేసీఆర్ ప్రకటించిన నాటి నుండి ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తీవ్ర మనస్తాపంతో వున్నారు. తాజాగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ 'తాటికొండ'కు పార్టీ టికెట్ రాకుండా 'కడియం' కుట్ర పన్నినట్లు ఆరోపించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో మాదిగ సామాజిక వర్గం అధికంగా వున్నందునా మాదిగలకే పార్టీ టికెట్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో 'కడియం' వద్దు.. 'రాజయ్యే' ముద్దు అంటూ పలు నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో నియోజకవర్గంలో 'కడియం', 'తాటికొండ'ల మధ్య విభేదాలు నేటికీ కొనసాగుతూనే వున్నాయి. సీఎం కేసీఆర్ తనకు హామినిచ్చాడని, పార్టీలో కొనసాగుతానని ప్రకటించినా 'తాటికొండ' పలు సందర్భాల్లో 'కడియం'పై వరుసగా చేస్తున్న వ్యాఖ్యలతో ఆయన పార్టీ మారే అవకాశాలున్నాయన్న విషయాన్ని స్పష్టం చేస్తుంది.

ఇదే క్రమంలో 'తాటికొండ', కాంగ్రెస్ నేత దామోదర రాజనర్సింహను కలిసి చర్చలు జరపడం సందేహాలకు తావిస్తుంది. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండే ఎమ్మెల్యేగా ఎన్నికైన 'తాటికొండ'కు పార్టీలోని సీనియర్ నేతలతో సత్సంబంధాలున్నాయి.

ఈ తాజా ఘటన రాజకీయవర్గాల్లో, అటు బీఆర్ఎస్ వర్గాల్లోనూ సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

సెప్టెంబర్ 15న టెట్ పరీక్ష

నవతెలంగాణ-వరంగల్

సెప్టెంబర్ 15 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని అదనపుకలెక్టర్ శ్రీవత్సవ అధికారులకు సూచించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టెట్ పరీక్ష నిర్వహించుటకు ఆయన పలుసూచనలు చేశారు. పోలీసు, మున్సిపల్, రవాణా శాఖ,వైద్య శాఖ,విద్య శాఖ,విద్యుత్ శాఖ అధికారు లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా కష్టసుఖాల్లో అండగా ఉంటా



నవతెలంగాణ-ఆత్మకూర్

పార్టీలకతీతంగా ప్రతి ఒక్క కుటుంబ కష్టసుఖాల్లో పాల్గొంటూ ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని కొమ్ము శ్రీకాంత్ అన్నారు. సోమవారం గీసుగొండ మండలం మనుగొండకు చెందిన నమిండ్లస్వామి అకాలమరణం చెందగా స్వామి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. స్వామి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించి కొమ్ము శ్రీకాంత్ ఔదార్యంచాటుకున్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే తన ధ్యేయంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ పరామర్శలో మాజీ సర్పంచ్ చాపర్తి కనకయ్య, మర్రి చేరాలు, కొమ్ము మల్లస్వామి ,గాడ్దుల కొమురయ్య, మాదాసి రాంబా బు, మర్రి చిన్న ఎల్లయ్య, గుండా రమేష్, కాగితఅశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల జిమ్మిక్కులకు పాల్పడుతున్న పాలకులు

తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక డిమాండ్



నవతెలంగాణ-వరంగల్

గత ఎన్నికల హామీలను అమలు చేయకుండా వచ్చే ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రజల్ని మభ్య పెట్టేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారని గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ఓట్లు అడిగే అర్హత లేదని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్, ఏఐఎడ బ్ల్యూఎఫ్ రాష్ట్ర బాధ్యుడు గోనె కుమార స్వామి, ఏఐసీటీయు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నర్ర ప్రతాప్ ఏఐఎఫ్డిడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద రవి అన్నారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ ఎన్ని ఆశలతో అనేక త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అప్పులు పెరిగి అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నదని పేద మధ్యతర గతి ప్రజానీకం ఆశించినంత నిధులు నియామకాలు కనీస అవసరాల పరిష్కారం జరగడంలేదని నిత్యవసర వస్తువుల ధరలు మాత్రం ఆకాశాన్ని అంటి ఉపాధి తగ్గి అష్టకష్టాలు పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టింపులేదని ఆందోళన వ్యక్తంచేశారు. పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూములు ఒకవైపు అజ్ఞాతవాంతం మరోవైపు ప్రభుత్వమే అమ్మకాలకు పాల్పడుతుంటే నిలువ నీడలేని వారి పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీలకు ఆత్మగౌరవం లేక బానిసబతుకులుగా మారింద న్నారు. బాలికలు మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయన్నారు. కొత్త కొత్త పథకాల పేరుతో అరకొరగా అమలు చేస్తూ మెజారిటీ ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారని ఆరోపించారు. వరంగల్ జిల్లా ఏర్పడిసంవత్సరాలు గడుస్తున్న నీటికి కలెక్టరేట్ నిర్మాణం చేయకపోవడం శోచనీయమన్నారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజా సమస్యల పరిష్కా రం పై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న గత ఎన్నికల ముం దు ఇచ్చిన హామీలను తక్షణమే పరిష్కరించి ఎన్ని కల్లో ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించా రు.అనంతరం సమస్యలతో కూడిన మెమొరాం డాన్ని స్థానిక అదనపు కలెక్టర్ శ్రీవాత్సవ కు ఇచ్చా రు.ఈ కార్యక్రమంలో ఏఐకెఎఫ్ జిల్లా ప్రధాన కార్య దర్శి కుసుంబ బాబూరావు, సీనియర్ నాయకుడు నాగేల్లి కొమురయ్య, ఏఐఎఫ్ డిడబ్ల్యు జిల్లా అధ్య క్షురాలు కనకం సంధ్య, ఏఐసిటియు జిల్లా నాయకులు కందికొండ కుమారస్వామి అప్పనపురి నరస య్య జటబోయిన నర్సయ్య ఏఐఎఫ్ డివై నగర నాయకుడు పరిమళ గోవర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బడుగులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపీణీ చేసిన ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-వర్ధన్నపేట

దేశంలో పేదబడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని రాందాస్‌తండా, నల్లబెల్లికి చెందిన 10మంది కల్యాణ లక్ష్మిలబ్ధిదారులకు రూ.10.01 లక్షల చెక్కులను ఎమ్మెల్యే అరూరిరమేష్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈపథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేకసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిళ్ల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ అప్పారావు, జడ్పీటిసి మార్గం బిక్షపతి , పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి, సర్పంచ్‌లు, ఎంపిటిసి, ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏజీఎఫ్ ఆధ్వర్యంలో గురుపుజోత్సవ వేడుకలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

మన బడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 5న వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను గురుపూజోత్సవం సందర్భంగా సన్మానించనున్నట్లు బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. దీనికి సంబందించి అన్ని మండలాల మండల విద్యా శాఖ అధికారులకు హన్మకొండ హంటర్ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే శాలువాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రభుత్వ విద్యాలయాలలో జరగబోయే గురుపుజోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధిలు పాల్గొనాలని సూచించారు. ఈకార్యక్రమంలో మన బడి మన బాధ్యత కోఆర్డినేటర్ దోమ కుమార్, ఎంఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

నివాసగృహాల నడుమ వైన్‌షాప్‌తో గందరగోళం

రాత్రయితే ఆకతాయిలా వెకిలిచేష్టలు, అరుపులు

నవతెలంగాణ-నెక్కొండ

నివాస గృహాల నడుమ వైన్ షాపులు నెలకొల్పడంతో ఇళ్లల్లో కుటుంబా లతో ఉండలేకపోతున్నామని తక్షణం వైన్‌షాపులను ఊరు బయటకు మార్చేయాలంటూ సోమవారం పోలీసులకు, కార్యదర్శి నెక్కొండ కు చెంది న వడ్డే సుధాకర్ ఫిర్యాదు చేశారు. మధ్య రాత్రి వరకు మద్యం తాగి వెకిలి చేస్అటలకు పాల్పడుతూ అరుపులు, గోలలు పెడుతున్నారన్నారు. రాత్రయితే ఆకతాయిలా అల్లర్లతో ఇళ్ళలో కుటుంబాలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారని, వైన్ షాపులను ఇల్ల నడుమను నెలకొల్పడంతో చుట్టుపక్క ఇళ్లలో కుటుంబాలు జీవన ఉండలేకపోతున్నాయని, కిరాయిల ఉండేవారు సైతం వెళ్ళిపోతున్న దాఖలాలునట్లు పిర్యాదులు పేర్కొన్నారు. వరంగల్ రోడ్ లోని వైన్ షాప్(తెలంగాణ) వైన్ షాప్ పై ఫిర్యాదు చేశారు. ఈ సంవత్సరం కొత్తగా టెండర్లు పొందిన వారు ఊరి బయటనే పెట్టాలనే నిబంధనతో అనుమతివ్వాలని గ్రామపంచాయతీ కార్యదర్శి,ఎస్ఐ ని సుధాకర్ కోరినట్లు చెప్పారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులకు, జిల్లా కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అవసరమైతే న్యాయస్థానాన్ని సైతం ఆశ్రయిస్తామన్నారు.

బూటకపు హామీలతో మోసంచేస్తున్న ఎమ్మెల్యే అరూరి

అవినీతి ఎమ్మెల్యేను నిలదీసిన కాంగ్రెస్ నాయకులు, యువకులు



నవతెలంగాణ-వర్ధన్నపేట

బూటకపు హామీలతో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ మండలవర్కింగ్ ప్రెసిడెంట్ జక్కి శ్రీకాంత్ విమర్శించారు. సోమవారం వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో చేపల పం పిణీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఆరూరి ర మేష్‌ను నల్లబెల్లి కాంగ్రెస్ నాయకులు, యువకులు నిలదీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంనీ నల్లబెల్లి గ్రామంలో బిఆర్ఎస్ వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఇప్పటివరకు చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. పదేళ్ల పాలనలో ఒక్కఇల్లు కూడా మంజూరు చేయలేదు సెంటు భూమి కూడా ఇవ్వనిచరిత్ర ఎమ్మెల్యే రమేష్‌దన్నారు. గ్రామానికి వచ్చి అసత్యపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. గతంలో ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ఎన్నికల సమయంలో మోసం చేయడానికి గ్రామాల పర్యటన చేస్తున్నారని అన్నారు. గతంలో ఇచ్చిన కమిటీ హాల్ నిర్మాణమే, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లే , దళితులకు మూడు ఎకరాల భూమి, ఇవ్వకుండా బీసీ బంధు, దళితబంధు పేరుతో ప్రజలను మోసం చేస్తూ కార్యకర్తలకు మాత్రమే ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్నారని అన్నారు. సభ ప్రాంగణంలో ప్రజాస్వామ్య బద్దంగా సమస్యలు చెబుతున్న యువకులపై నియంత ధోరణి వహిస్తూ యువకులు అడిగిన ప్రశ్నలకు కంగుదిన్న ఎమ్మెల్యే గ్రామానికి చేసిన ఒక్కఅభివద్ధి కూడా చెప్పలేకపోవడం ఆయన అసమర్ధ పాలనకు నిదర్శనమని అన్నారు. గ్రామంలో రూ.43 కోట్ల అవినీతిని అభివద్ధి చేశామని చెప్పడం దుర్మార్గమని రూ.43 కోట్లతో చేసిన పనుల వివరాలు తెలియజేయాలని యువకులు డిమాండ్ చేశారు.

రూ .86 లక్షలతో చేసిన సిసి రోడ్ల నిర్మాణంలో అవినీతి జరిగిందని చెప్తుంటే ఆ విషయాలను పట్టించుకోకుండా ఆసరా పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, రైతుబంధు పథకాలను కంఠస్థ పద్యంలో నేర్చుకున్న ఎమ్మెల్యే ఎక్కడికి వెళ్లినా అవే పథకాలను చెప్పడం తప్ప గ్రామాలకు చేసిన అభివృద్ధి చెప్పకపోవడం ఆయన పాలనలో జరుగుతున్నది అని ఎద్దేవాచేశారు. అవినీతి తప్ప అభివద్ధి ఎక్కడ జరగలేదని అన్నారు. ఎమ్మెల్యే రమేష్ చిత్తశుద్ధి ఉంటే తానుచేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చే యాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బిర్రు రాజు, నల్లబెల్లి అధ్యక్షుడు తాటికాయల దిలీప్, బిర్రు లక్ష్మణ్,గోలి రాజేష్, బిర్రుబాబు, అభి, పోలసాని దేవేందర్ రావు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-వర్ధన్నపేట

బస్సు మోటార్ సైకిల్ ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వర్ధన్నపేట మండలం కట్య్రాల గ్రామానికి చెందిన కన్నె ఐలయ్య(60) తన ద్విచక్ర వాహనంపై వర్ధన్నపేట గ్రామం నుండి వరంగల్‌కు తన ద్విచక్ర వాహనం సోమవారం ఉదయం ఏడున్నర గంటల సమయంలో వెళుతుండగా వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి క్రాస్‌రోడ్ సమీపంలో హనుమకొండ డిపో కు చెందిన ఆర్టీసీబస్ వరంగల్ నుండి ఖమ్మం వైపు వెళుతూ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో కన్నెఐలయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. వాహన దోద లు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని తరలించారు. ఐలయ్య భార్య కన్నె లక్ష్మి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా ఐలయ్య కుమారునికి ఇటీవలే వివాహం జరగగా నూతన దంపతులను వరంగల్ భద్రకాళి దేవాలయంలో పూజలు నిర్వహించేందుకు కుమారుడు, కోడలును ఆటోలు పంపించి ఆటో వెనకాల ఐలయ్య ద్విచక్ర వాహనంపై వెళ్తుండగాఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి ఇద్దరు భార్యలు కుమారుడు, కూతురు ఉన్నారు.

నూతన రేషన్‌కార్డులను మంజూరు చేయాలి : డీవైఎఫ్ఐ



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణరాష్ట్రంఏర్పాటు జరిగి తొమ్మిదేళ్లు పూర్తవుతున్నప్పటికీ నేటికీ నూతన రేషన్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయలేదనీ డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి ధర్మారం సాంబమూర్తి అనారు. కొత్తరేషన్‌కార్డులను ప్రజలకు అందజేయాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కిలా తహశీల్దార్ నాగేశ్వరరావుకి మెమొరండం అందచేశారు. ఈ కార్యక్రమన్నీ ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో ప్రజలుఇబ్బందుల పాలవుతున్నారన్నారు. ఈ మధ్యకాలంలో ఆగస్టు 21వరకు నూతన రేషన్ కార్డులను అమలు చేస్తామని పాత రేషన్ కార్డులలో పిల్లల పేర్లు జమచేసే ప్రక్రియ ప్రారంభమైన కొన్ని సాంకేతిక లోపాలదృష్ట్యా పూర్తిస్థాయిలో పని జరగడం లేదన్నారు. నూతన రేషన్‌కార్డుల మాట జాడలేకపోవడంతో రేషన్‌కార్డులు లేని వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఏ విధంగా అర్హత సాధిస్తారని ప్రశ్నించారు. వెంటనే కిలా వరంగల్ మండలం లో నూతన రేషన్ కార్డులు లేని కుటుంబాలను సర్వే చేసి పారదర్శక పద్ధతిలో నూతన రేషన్ కార్డులను జారీ చేయాలని తహశీల్దార్‌కు మెమోరండం ఇవ్వడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో చరణ్, అనూష, రజిని, స్వాతి, బాబు, యాకూబ్, రఫీ, సమీర్, బద్రి, రాజు, సుగుణాకర్, వలి, విక్రమ్ కుమార్, రజియా, పరహాణ షమీనా తదితరులు పాల్గొన్నారు.

దళితబంధులో ప్రజా ప్రతినిధుల జోక్యం తగదు

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్



నవతెలంగాణ కాశిబుగ్గ

దళితుల సమగ్ర అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు ఎంపికలో ప్రజాప్రతినిధుల జోక్యం తాగదని బహుజన్ సమాజ్ పార్టీ వరం గల్ జిల్లా అధ్యక్షుడు మంద శ్యామ్ అన్నారు. ఈమేరకు సోమవారం జిల్లా కలెక్టర్ ప్రావిణ్యను కలిసి మంద శ్యామ్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ పథకంలో ప్రజా ప్రతినిధుల జోక్యం వల్లే అధికార పార్టీ కార్యకర్తలు తప్ప సామాన్యులకు న్యాయం జరగడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్ అని చూసుకొని సమగ్ర విచారణ జరిపి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జన్ను అనిల్, జిల్లా నాయకులు గజ్జి దయాకర్ వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజకవర్గం ఇంచార్జీలు బస్కే నాగరాజు పుష్పిత లయ, తూర్పు నియోజకవర్గ అధ్యక్షులు జన్ను భరత్ మండల మహిళా కన్వీనర్ నీలిమ ఎస్ఎస్‌యు ఉమ్మడి వరంగల్ నాయకులు మారపల్లి మనోజ్ , మంద వినోద్, వినయ్ శ్రీకాంత్, వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-సుబేదారి



జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో స్వీకరిస్తున్న దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ మహేందర్‌జీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈప్రజావాణిలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చే దరఖాస్తులను డిఆర్డిఏ పిడి ఆకవరం శ్రీనివాస్, జిఎం ఇండస్ట్రీస్ హరి ప్రసాద్, హనుమకొండ ఆర్డిఓ రమేష్‌లు దరఖాస్తులను స్వీకరించి వివిధ శాఖల జిల్లా అధికారులను వీటిపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 119 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, ఓరుగంటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.60 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ ఆదేశానుసారం సోమవారం 6వ డివిజన్ నయీమ్ నగర్ జాగృతికాలనీ ప్రాంతంలో రూ.60 లక్షలతో జరుగుతున్న సీసీ రోడ్డు, డ్రైన్ పనులను స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు ప్రారంభించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి సుమన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బజ్జూరి అజయ్ కుమార్,`కస హరీష్, శ్రవణ్ బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కాలనీ కమిటీ సభ్యులు అంచురి విజయ్‌కుమార్, శనిగరపు విజయ్, మాధవరెడ్డి, రమేష్, కాలనీవాసులు కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

మూలవిరాట్ విగ్రహాలకు స్వాగతం పలికిన గండ్ర దంపతులు



నవతెలంగాణ-శాయంపేట

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి జయశంకర్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి లోక కళ్యాణం నిర్మిస్తున్న శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టాపన కోసం తిరుమల తిరుపతి నుండి తెప్పిస్తున్న మూలవిరాట్ విగ్రహమూర్తులకు పరకాల-హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారిఏట స్టేజి హెచ్‌పి పెట్రోల్ బంకు వద్ద సోమవారం గండ్ర దంపతులు స్వాగతం పలికారు. అర్చకులు వినుకొండ రాజకుమార్, మణికంఠలు ప్రత్యేక పూజలు, జలాభిషేకం చేశారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా, డబ్బు చప్పుళ్ళు, డిజె సౌండ్స్, మహిళల కోలాటాలతో ఆధ్యాత్మికత వాతావరణంలో శోభాయాత్రతో జిల్లా కేంద్రానికి తీసుకువెళ్లారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామ్‌శెట్టి, లతాలక్ష్మారెడ్డి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, గొట్టిముక్కుల స్వాతి, విష్ణు, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ రేణికుంట్ల సదయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసిఆర్ తమగోడును ఆలకించాలి



నవతెలంగాణ-హన్మకొండ

పాఠశాల విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి, అప్పటి వరకు మినిమం టైం స్కేల్ అమలు చెయ్యాలని, ముఖ్యమంత్రి కేసిఆర్ తమగోడును ఆలకించాలని సోమవారం వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నెల 16న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు డైరెక్టరేట్ అఫ్ స్కూలు ఎడ్యుకేషన్ ముట్టడి తో పాటు హన్మకొండ, వరంగల్ జిల్లా సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష, నిరసన ఉద్యమం గత 20 రోజులుగా జిల్లా కేంద్రం హన్మకొండ ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిరసన తెలుపుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లు తక్షణమే ప్రభుత్వం నెరవేర్చకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘ హన్మకొండ, వరంగల్ జిల్లాల జాక్ నాయకులు కనకయ్య, రాజు, శశిధర్, శ్రీధర్‌గౌడ్ , మొగిలిచెర్ల శ్రీనివాస్, సుద్దాల ఆనందం, ఎం.శ్రీనివాస్, స్వాతి, మనోజ, ఉమ తదితర నాయకులు, జిల్లాలలోని అన్ని మండలాల సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల రూ.50వేల సహాయం



నవతెలంగాణ-శాయంపేట

తమతో పాటు చదువుకున్న చిన్ననాటి మిత్రుడు మాస్కుల కుమారస్వామి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా, విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు రూ.50వేల ఆర్థిక సహాయం అందించి ఆకుటుంబానికి చేయూతనిచ్చారు. మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన మాస్కుల కుమారస్వామి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. అతనితో పాటు 1993-94లో నేరేడుపల్లెలో పదవతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆకుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించి రూ.50వేల నగదును జమ చేశారు. సోమవారం పూర్వ విద్యార్థులు సందర్శించి కుమారస్వామి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రూ.50 వేలనగదు ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రశాంత్, విద్యాసాగర్, లింగానాయక్, మంజుల, రాజు, రాజేందర్, రఘుపతి, దేవేంద్రచారి, శ్రీనివాస్, రజనీకాంత్‌రెడ్డిలు పాల్గొన్నారు.

చల్లాను ఓడించడమే లక్ష్యం : బీజేపీ



నవతెలంగాణ-నడికూడ

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ఓడించడమే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, నాయకులు డాక్టర్ కాళీప్రసాద్‌లు బీజేపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, బిజెపి నాయకులు డాక్టర్ కాళిప్రసాద్‌లు హాజరై మాట్లాడుతూ దళితులను గడ్డి పోచలాగా చూసే పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని దళితులు ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. చల్లాని ఓడించడమే మాలక్ష్యమని పరకాల నియోజకవర్గంలో బిజెపి కమలం పువ్వు జండా ఎగరేయడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి జయంతిలాల్, మేకల రాజు వీరు, మండల ప్రధాన కార్యదర్శులు గోనెల కోటేశ్వర్, దండు సురేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల దివాకర్, జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రవీంద్ర యాదవ్, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ ప్రవీణ్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షుడు సుధీర్, మండల సోషల్ మీడియా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో న్యాయం చేయాలి

కలెక్టరేట్ ధర్నాలో సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్





నవతెలంగాణ-సుబేదారి

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో న్యూశాయంపేట దళితులకు న్యాయం చేయాలని కలెక్టరేట్ ధర్నాలో సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలె క్టర్ కార్యాలయం ఎదుట మండలకమిటీ ఆధ్వర్యంలో న్యూశాయంపేట దళితులతో ధర్నా నిర్వ హించి అదనపు కలెక్టర్ మహేందర్‌జీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చక్రపాణి మాట్లాడుతూ న్యూశాయంపేటలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లస్థలాలకు దళితుల భూములను తీసుకున్నారని చాలా సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న దళితుల భూమినివారికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం శంకుస్థాపన సందర్భంలో దళితులను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించి శంకుస్థాపన చేశారని అది ముమ్మాటికి దళితుల హక్కులనుహరించడమేనన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి భూములు కోల్పోయిన దళితులకు బేషరతుగా ఇండ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయమై భూములు కోల్పోయి నటువంటి శాయంపేట దళితులు బీఆర్ఎస్ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్ళగా తుది తీర్పులో భూములు కోల్పోయిన వారికి ఇళ్లు ఇవ్వాలని డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. కోర్టులో సైతం నాటి జిల్లా, డివిజన్ రెవెన్యూ అధికారులు తప్పుడు వాదనలు వినిపించారని, అయినా ప్రభుత్వం దళి తులకు డబుల్ బెడ్ రూమ్‌ఇవ్వాలని ఆదేశించింది. ఈతీర్పు కాపీలను వెనువెంటనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయభాస్కర్, నాటి కాజీపేట తహశీల్దార్, జిల్లా కలెక్టర్‌లకు అందించడం జరిగిందన్నారు. పంపిణీ జరిగే సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని నాడు హామీఇచ్చారన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ విషయంలో భూములు కోల్పోయి నటువంటి శాయంపేట దళితులను పరిగణలోకి తీసుకొని పంపిణీ చేపట్టాలని చక్రపాణి డిమాండ్ చేశారు. దీనికి స్థానిక ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ బాధ్యత వహించాలని అయన డిమాండ్ చేశారు. లేనిచో సామాజిక, ప్రజా సంఘాలను, కలిసి వచ్చేపార్టీలను కలుపుకొని భవిష్యత్తులో పోరాడుతామని, భూములు కోల్పోయిన దళిత శ్రేణులకి భరోసా నిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండలనాయకులు తొట్టె మల్లేశం, ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్, వస్కుల మల్లేశం, గద్దల బద్రి, గడ్డం అశోక్, కొట్టే శివ, దండుదయాకర్, వస్కుల మూర్తి, మంద బాబు, ఉమ్మడి కృష్ణమూర్తి, లక్ష్మి విజయ, ఏలియా, సదిరం సామి,వస్కులాసురేష్ స్థానికదళిత భూ నిర్వాసితులు 30 మంది పాల్గొన్నారు.

సామాన్యులకు అందుబాటులో గృహవసతి : చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ

పేదలకు, మధ్య తరగతి ప్రజలకు నగరంలో అపార్ట్మెంట్ ఇళ్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ను వడుప్స, ప్రైవేట్ టీచర్స్, ప్రైవేట్ ఉద్యోగులు కోరారు.పేదవాడి సొంతింటి కల సహకారం అయ్యేలా, మధ్య తరగతికి వాడికి గహ యోగం కలిగేలా తెలంగాణ ప్రభుత్వం ఆలోచిస్తోంది. దానికి అడుగులు ఓరుగల్లో పడుతున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం పేదవారికోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గహలక్ష్మి పథకం అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పేద, మధ్య తరగతి, సంఘటిత అసంఘటితరంగాల్లో ప్రైవేటు ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి గహ వసతి కల్పించేందుకు తక్కువ ధరలు ఇల్లు అందించేలా అడుగులు పడనున్నాయి.దీనికిచీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం, ఉమ్మడి వరంగల్ జిల్లా నియోజకవర్గల్లో పశ్చిమ నియోజకవర్గంలో అత్యధికంగా ప్రైవేటు ఉద్యోగులు పేద మధ్యతరగతి వర్గాలు అధికంగా నివసిస్తున్నారు. ఇప్పటికే ప్లాట్లు, అపార్ట్మెంట్లు ఇంటి ధరలు ఆకాశాన్నంటి కొనలేని స్థితికి చేరిన నేపథ్యంలో చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. సామాన్యుడికి తక్కువ ధరలు గహ యోగం లభించేలా ప్రయత్నాలను ముమ్మరం చేశారు. పేదలకు అందుబాటు ధరల్లో వచ్చేలా అపార్ట్మెంట్ కట్టించి అందించే చేపడుతున్నారు. ఇప్పటికే ఆ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ చీఫ్ విప్, కుడా



చైర్మన్ సోమవారం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ తో సెక్రటరియేట్ లో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ పేదలకు, మధ్య తరగతికి అందుబాటు ధరల్లో అపార్ట్మెంట్ ఇళ్లు ప్రభుత్వం కట్టించి ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన అరవింద్ కుమార్ గారు కుడా ఆధ్వర్యంలో అపార్ట్మెంట్లు నిర్మించేలా చూస్తామన్న తెలిపారు. తక్కువ ధరకే ఇంటి ఫ్లాట్ అందించేందుకు ప్రభుత్వం సుముఖ%ీ%గా ఉందని స్పష్టత, పేద, మధ్య తరగతి వాడి సొంత ఇంటి కల సాకారం అయ్యేలా చూస్తామని అన్నారు. అతి త్వరలో అందుబాటు ధరలో ఇండ్లు నిర్మించి అందించేలా చర్యలు చేపడుతమని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ ఏం చేసిందని ఓట్లు అడిగేందుకు వస్తారు : ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏమి అభివద్ధి చేసిందని ఏం ముఖం పెట్టుకొని ఓట్లు అడిగేందుకు వస్తారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మండిపడ్డారు. మండలం సోమవారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో 80 లక్షలతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.అనంతరం సర్పంచ్ కమల రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ అభివద్ధిని నోచుకోని గ్రామాలను సైతం పట్టణాలకు దీటుగా అభివద్ధి చేశామన్నారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు ఆదరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు.మళ్లీ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఓట్ల కోసం వస్తే తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. 24 గంటలు ప్రజా సంక్షేమం కోసమే నా జీవితాన్ని అంకితం చేశానని అన్నారు. అర్హులందరికీ గహలక్ష్మి పథకంలో గృహాలను అందజేస్తున్నామని, దళితులకు దళిత బంధు, బీసీలకు బీసీ బంధు అందిస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు.

ఆరు సంవత్సరాలైనా అందని పెన్షన్

దళిత మహిళల భర్తలు చనిపోయి ఆరు సంవత్సరాలు గడిచిన పెన్షన్ రావడంలేదని వితంతువులు కొత్త సూరమ్మ, మిట్టపెల్లి సారమ్మ ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన దరఖాస్తు తీసుకుంటున్నారు తప్ప పెన్షన్లు ఇవ్వడం లేదని వారు గోడు వెళ్లబోసుకున్నారు. వెంటనే అధికారులు పెన్షన్ అందజేయాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఎవరికైనా పెన్షన్లు రాకుంటే నా దష్టికి తీసుకుకొస్తే వెంటనే అందిస్తామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత రజినీకర్,జడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు,రాష్ట్ర నాయకులు ఎన్కతాళ్ళ రవీందర్,పార్టీ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి,ఏఎంసీ చైర్మన్ బొల్లబోయిన రాధా రవి యాదవ్,డి.ఈ లింగారెడ్డి,ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఎంపీఓ చేతన్ రెడ్డి,ఉప సర్పంచ్ వనమాల సుధాకర్, రైతు కోఆర్డినేటర్ రాయరాకుల రవీందర్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-దామెర

మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఎంపీపీ కాగితాల శంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ నివేదికను వినిపించారు.మొదటగా వ్యవసాయ శాఖ ఏఈఓ శివలీల మాట్లాడుతూ రైతు బీమా 18 ఏళ్ల నుండి 59 ఏళ్లలోపు వయసు గల రైతులకు వర్తిస్తుందని వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో 7866 మంది రైతులు ఉండగా వీరందరికీ రైతుబంధు వర్తిస్తుందని, 2018 నుండి 2023 వరకు 85 మంది రైతులకు రూ.5 లక్షల రూపాయల చొప్పు న రైతు బీమా వారి నామిని ఖాతాలో జమ చేసినట్లు వివరించారు. పశు వైద్యాధికారి దీపిక మాట్లాడుతూ 2344 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగినదని తెలిపారు. మండలంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో 138 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేయడం జరిగిందని మిగిలిన యూనిట్లకు త్వరలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎంఈఓ రమాదేవి మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ని 100 శాతం పూర్తిగా అందించినట్లు తెలిపారు. ఈ సంవత్సరము కొత్తగా 175 అడ్మిషన్లు జరిగినట్లు తెలిపారు. మిషన్ భగీరథ ఏఈ సతీష్ కుమార్ మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్లను అందిస్తున్నట్లు తెలిపారు నేషనల్ హైవే రోడ్డు పనులు జరుగుతున్న గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్లకు కొంతవరకు అంతరాయం జరుగుతున్నదని తెలిపారు . వివిధ శాఖల అధికారులు నివేదికలను



సమావేశంలో నివేదించారు.ఎంపీపీ కాగితాల శంకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి ఆశీస్సులతో మనం మండలాన్ని ఏర్పాటు చేసుకొని అభివద్ధిలో ముందున్నామని తెలిపారు. కొత్త మండలం అయినప్పటికీ అభివద్ధిలో అన్ని మండలాల కన్నా ముందున్నామని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని అన్నారు అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో పని చేసినప్పుడే అభివద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాసర్ల రవీందర్, ఎమ్మార్వో జ్యోతి వరలక్ష్మి దేవి, జెడ్పిటిసి కల్పనా కష్ణమూర్తి, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, ఆయా గ్రామాల సర్పంచులు మరియు ఎంపీటీసీలువివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నారాయణ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-సుబేదారి

నక్కలగుట్టలో నిర్వహించబడుతున్న నారాయణ కార్పొరేట్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, హనుమకొండ కలెక్టర్ కార్యాల యంలో గ్రీవెన్స్ సెల్‌లో జాయింట్ కలెక్టర్ సి.హెచ్. మహేందర్‌జీకి వినతిపత్రం అందజేశారు విద్య పేరుతో వ్యాపారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న నారాయణ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో డీవైఎఫ్ఐ సభ్యులు పాల్గొన్నారు.

కుటుంబ సమస్యలతో మహిళ ఆత్మహత్యాయత్నం

కాపాడిన సీపీఎం నాయకుడు

నవతెలంగాణ-హసన్‌పర్తి



గ్రేటర్ 66వ డివిజన్ పరిధి హసన్ పర్తిలోని ఓ దనిక కుటుంబానికి చెందిన మహిళ కుటుంబ సమస్యలతో బాదపడుతూ ఆదివారం చింతగట్టు క్యాంపు ఉపకెనాల్‌పై ఏడుస్తూ ఆత్మహ త్యాయత్నానికి పాల్పడింది. వెంటనే అప్రమత్తమైన సీపీఎం మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు గుడిసె కేంద్రం వద్ద ఉన్న మహిళలు జక్కు సరోజన, గునిగంటి విజయ, శేఖర్, అజ్మీర్ బుచ్చన్నలను అప్రమత్తం చేసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడేందుకు వచ్చిన ఆ ధనిక మహిలను ఓదార్చి కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆమె ఆత్మహత్యాయత్నాన్ని నివారించారు. విషయం తెలిసిన గ్రామస్తులు సీపీఎం మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములును అభిన ందించారు. మహిళలు చిన్న చిన్న విషయాలను మనస్థాపం చెందిన ఆత్మ హత్యలకు పాల్పడడం సరికాదని సమస్యల పరిష్కారం కోసం అనేక మార్గాలు న్నాయని ప్రజలు ఇటువంటి విషయాలను అర్థం చేసుకొని ఆర్థాంతరంగా తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని గుమ్మడిరాజుల రాములు హితవు పలికారు.

ఎస్సార్ బిటెక్ విద్యార్థికి పేపాల్‌లో డ్రీమ్ జాబ్

రూ.34.4 లక్షల ప్యాకేజీ

అభినందించిన ఎస్సార్ యాజమాన్యం

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ యూనివర్సిటీకి చెందిన బిటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థి ఎల్లా కృష్ణవేణికి పేపాల్ డ్రీమ్‌లో ఉద్యోగం లభించింది. సామాన్య కుటుంబం నుంచి బిటెక్ చదివిన విద్యార్థినికి రూ.34.4 లక్షల ప్యాకేజీతో ఎంపిక కావడం పట్ల ఎస్సార్ యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దీపక్‌గార్గ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సార్ యూనివర్శిటీలో బిటెక్ సీఎస్ఈ చదువుతున్న చివరి సంవత్సరం విద్యార్థి ఎల్లా కష్ణవేణి అనే ఒక అసాధారణమైన విద్యార్థిని సాధించిన ఒక ముఖ్యమైన విజ యాన్ని ప్రకటించేందుకు ఎస్సార్ విశ్వవిద్యాలయం ఆనందంగా ఉందన్నారు. ఆన్‌లైన్ చెల్లింపుల్లో గ్లోబల్ లీడర్ అయిన పేపాల్ రూ.34.4 లక్షల వార్షిక ప్యాకే జీతో గౌరవమైన ఉద్యోగ నియామకాన్ని పొందడం ద్వారా ఆమె అసాధారణమైన ఫీట్‌ను సాధించిందన్నారు. అత్యంత పోటీతత్వమైన కార్పొరేట్ ప్రపంచంలో అభివృద్ధి చెందేందుకు వీలుగా విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్య, సమగ్రమైన ప్రణాళిక అందించడంలో ఎస్సార్ యూనివర్శిటీ యొక్క తిరుగులేని నిబద్ధతకు కష్ణవేణి విజయం నిదర్శనమన్నారు. ఎల్లా కృష్ణవేణి సాధించిన ఘనత ఆమె వ్యక్తిగత విజయాన్ని ప్రతిబింబించడమే కాకుండా మొత్తం ఎస్సార్ యూనివర్శిటీ కమ్యూనిటీ యొక్క శ్రేష్ఠత, అంకితభావాన్ని హైలైట్ చేస్తుందన్నారు. ఈసంస్థ తన విద్యార్థులు తమ కెరీర్‌లో విశేషమైన మైలురాళ్లను సాధించేందుకు శక్తివంతం చేసేందుకు ప్రపంచ స్థాయి విద్య, వృద్ధిని అందించడం కొనసాగిస్తుందన్నారు.

దళిత పేద రైతులకు న్యాయం చేయండి

అదనపు కలెక్టర్ మహేందర్‌జీకి కార్పోరేటర్ వినతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

దళిత పేద రైతులకు న్యాయం చేయాలని కోరుతూ 55వ డివిజన్ కార్పోరేటర్ జక్కుల రజితవెంకటేశ్వర్లుయాదవ్ సోమవారం కలెక్టరేట్ గ్రీవన్‌సెల్‌లో జాయింట్ కలెక్టర్ మహెందర్‌జీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భీమారం రెవెన్యూ శివారు ప్రాంతంలోని సర్వే నెం.340, 350లో కత్తిగుట్టలో గల ప్రభుత్వ భూమిలో భీమారం, కొమటిపల్లికి చెందిన సుమారు 83 మంది దళిత కుటుంబాల జీవనోపాధి కోసం 1986లో ప్రభుత్వం పట్టా పాసు పుస్తకాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ భూమిలో 11 మంది కుటుంబాల వారి భూమి ఓఆర్ఆర్ క్రింద అవార్డు కాపీని తీసుకొని నష్ట పరిహారం కింద డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. మిగతా కుటుంబాలకు తెలంగాణ పాసు పుస్తకాలు ఇప్పించి వారి కుటుంబాలకు న్యాయం చేయాలని స్థానిక కార్పోరేటర్ జక్కుల రజితవెంకటేశ్వర్లుయాదవ్ జాయింట్ కలెక్టర్ మహెందర్‌జీని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేసీని కలిసిన వారిలో రైతు బందు జిల్లా సభ్యుడు సంగాల విక్టర్‌బాబు, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు సంగాల ప్రేమ్‌కుమార్, డివిజన్ ఉపాధ్యక్షుడు సంగాల చిన్న, పల్లపు రవికుమార్ తదితరులున్నారు.

సీపీని కలిసిన తరాలపల్లి గ్రామస్తులు

నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ 45వ డివిజన్ తరాలపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ కులస్తులు సోమవారం వరంగల్ నగర పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యల పరిష్కారం కొరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తరాల పెళ్లి మాదిగ కులానికి సంబంధించి స్మశాన వాటిక భూమి 38 గుంటలను గతంలో కాలనీ పెద్ద మనుషులు కొనుగోలు చేయడం జరిగింది. అట్టి భూమిలో ప్రస్తుతం 24 గంటల భూమి మాత్రమే ఉందని, మరొక 14 గంటల భూమి అక్రమనకు గురైందని, అట్టి భూమిని గ్రామానికి చెందిన కోరబోయిన కనకయ్య అతని కుమారుడు కోరబోయిన రాజు కబ్జా చేశారని, దళితుల స్మశాన వాటిక భూమిని కబ్జా చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అట్టి భూమిని తమకు అప్పగించాలని నగర పోలీస్ కమిషనర్ను కోరడం జరిగిందన్నారు. వారు సమస్యపై స్పందించి త్వరలోనే పరిష్కారం చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దల ఎర్ర వెంకటయ్య ఆరురీ రంజిత్, ఏలూపుకొండా సాంబయ్య, ఆరురీ రాంబాబు, సింగరపు నాగరాజు,ఎర్ర గణేష్, మునిగాల అజయ్, ఆరురీ పాపయ్య,జేరీపోతుల కష్ణంరాజు, ఆరురీ మైసయ్య, ఇల్లందుల సంతోష తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

నవతెలంగాణ-హసన్‌పర్తి

రక్తదానం ప్రాణదానంతో సమానమని 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. హసన్‌పర్తికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కొత్తపల్లి కళ్యాణి ఆరోగ్య సమస్యతో బాదపడుతూ హనుమకొండలోని జనని ఆసుపత్రిలో చేరింది. ఆమెకు అత్యవసరంగా రక్తం తక్కువగా ఉందని ఆమె బ్లడ్ గ్రూపుకు సంబందించిన రక్తం అవసరమైనట్లు కుటుంబ సభ్యులు దాతలను వేడుకున్నారు. దీంతో హసన్‌పర్తి జడ్పీఎస్ఎస్ పదవ తరగతి 2001-2002 ఫౌండేషన్ వారు తక్షణమే స్పందించారు. వెంటనే హసన్‌పర్తికి చెందిన దాత శీలం గోపి ఫౌండేషన్ ద్వారా స్వచ్ఛందంగా రక్తం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ దాతను అభినందించారు. అలాగే ఫౌండేషన్ సభ్యులు మేకల హరిశంకర్, పిట్టల కుమారస్వామి, మౌటం కిరణ్‌కుమార్‌లతో పాటు దాత గోపికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలకు ముందుకు వస్తున్న ఫౌండేషన్ సభ్యులు అభినందనీయులని కార్పోరేటర్ వారి సేవలను కొనియాడారు.



నవతెలంగాణ

3

నమ్మిక తెలుగు దినపత్రిక

జనగామ

మంగళవారం | సెప్టెంబర్ 05, 2023 | www.navatelangana.com

174 సర్వే నెంబర్ పై ఉన్న స్టేటస్‌కో ఎత్తివేయాలి

ఎమ్మెల్సీ పోచంపల్లికి సీపీఎం వినతి



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం చిన్నాంచర్ల గ్రామ శివారులో ఉన్న 174 సర్వే నెంబర్ పై ఉన్న స్టేటస్కో ఆర్డర్‌ను ఎత్తివేయాలని కోరుతూ సీపీఎం బృందం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం బృందం నాయకులు సుంచు విజేందర్ బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ 174 సర్వే నెంబర్ పై ఉన్న స్టేటస్‌కో ఆర్డర్‌ను రద్దు చేయడం కోసం జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి లేఖ రాయమని కోరుతూ సీపీఎం బృందం వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. 174 సర్వే నంబరు పూర్తిగా ప్రభుత్వ అసైన్డ్ భూమి అని తెలినా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. అట్టి భూమిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకొని నిరుపేదలకు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతం నరసింహులు, కడకంచి బాలరాజు, కడకంచి మల్లయ్య, తూర్పాటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ మంచాల సాంబరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్టేషన్‌గన్పూర్ ఇన్చార్జి సింగాపురం ఇందిర. పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో స్టేషన్‌గన్పూర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నూకల ఐలయ్య, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఇల్లందుల బాబు, కిసాన్ సెల్ జిల్లా కో-ఆర్డినేటర్ సత్యనారాయణ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన నాయకులు, గ్రామ శాఖ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్‌తోనే సాకారం

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర

నవతెలంగాణ-రఘునాథ్‌పల్లి

ఇందిరమ్మ రాజ్యం రావాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరా అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టే సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తున్నామని ఆమె తెలిపారు. స్టేషన్‌గన్పూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయిలో బలోపేతంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని. ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు ఉన్న ఎలాంటి అవసరం ఉన్న నేరుగా తనను కలవచ్చని సూచించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మళ్ళీ వైభవం తెచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికులుగా పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రస్తుతం రైతులకు 24 గంటల విద్యుత్ పేరుతో ముఖ్యమంత్రి కేసీఆర్ తనయుడు భారీ అక్రమాలకు పాల్పడుతూ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రోజు రోజుకు రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పై వ్యతిరేకత ఏర్పడుతుందని ఆమె వివరించారు. త్వరలో నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో గ్రామ గ్రామాల పర్యటించి బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తామని ఆమె తెలిపారు.

కాంగ్రెస్‌లో మారుతున్న రాజకీయాలు

స్టేషన్‌గన్పూర్ పై చింత స్వామి చూపు

నవతెలంగాణ-రఘునాథ్‌పల్లి



ఉమ్మడి జిల్లాలో అతిపెద్ద నియోజకవర్గమైన స్టేషన్‌గన్పూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఇప్పటికే డజన్ మంది పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. రోజురోజుకు రాజకీయాలు మారుతుండడంతో ఎవరికి టికెట్ వస్తదో అని కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం మాజీ ఉప ముఖ్యమంత్రి సీనియర్ కాంగ్రెస్ నేత దామోదర్ రాజనర్సింహ రఘునాథపల్లి మండలం శ్రీమన్నారాయణపురం గ్రామానికి రావడంతో రాజకీయాలు ఒకసారి వేడెక్కాయి. గ్రామ సర్పంచ్ భర్త చింత స్వామి ఉద్యమకారులుగా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఉంది. గతంలో రెండు, మూడు సార్లు పోటీ చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

పెద్దమ్మగుడికి దారికి మరమ్మత్తు పనులు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఆదివారం నిర్వహించే బోనాల పండుగ సందర్భంగా పెద్దమ్మ గుడి దగ్గరకు భక్తులకు, గ్రామప్రజలకు, వెళ్లడానికి వరద నీటి వల్ల దారి లేకపోవడంతో సోమవారం ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్ల ఉపేందర్ రెడ్డి 21వేల రూపాయల సొంత ఖర్చులతో దారిని మరమ్మతులు చేయించడం జరిగింది. గ్రామస్థులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతుబంధు సమన్వయ అధ్యక్షుడు జున్నుతుల సుధీర్ రెడ్డి, ప్రొఫెసర్ చిట్ల నర్సిరెడ్డి, కరోబార్ కృష్ణ వార్డు మెంబర్ ధీకొండ రాజు, బత్తిని బిక్షపతి, మెటే యాదగిరి, కుర్రెముల లక్ష్మీనారాయణ, కోయ్యడ చంద్రయ్య, దామెర రాంచందర్, దామెర నర్సయ్య, దామెర మల్లేశం, దామెర కృష్ణ, దికొండ శ్రీను, దికొండ ఆంజనేయులు, బత్తిని వీరస్వామి, ఎండీ.బరుద్దీన్, శ్రీహరి, నాగరాజు, శ్రీకాంత్, మహేష్, భాస్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం

స్థలం లక్ష్మీనారాయణపురంది... పేరు పాలకుర్తిది

సర్పంచ్, గ్రామస్తుల నిరసన - స్పందించిన మంత్రి ఎర్రబెల్లి

శిలాఫలకాన్ని మార్చాలని కలెక్టర్‌కు ఆదేశాలు



నవతెలంగాణ-పాలకుర్తి

అధికారుల నిర్లక్ష్యంతో సర్పంచ్ మల్యాల సరిత పరుశరాములు, ఎంపీటీసీ, ఉప సర్పంచ్ బోడిగే ప్రదీప్‌లతో పాటు గ్రామస్తులకు అసంతృప్తిని కలిగించింది. మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామ శివారులో హరిత హోటల్ నిర్మాణం కోసం సర్పంచ్ మల్యాల సరిత పరుశరాములుతో పాటు గ్రామస్తులు స్థలాన్ని కేటాయించారు. హరిత హోటల్ నిర్మాణానికి 25కోట్లు మంజూరు కావడంతో సోమవారం మంత్రులు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్‌లు శంకుస్థాపన చేశారు. లక్ష్మీనారాయణపురం శివారులో హరిత హోటల్ నిర్మాణం చేస్తుండగా శిలాఫలకంపై లక్ష్మీనారాయణపురం సర్పంచ్‌తో పాటు ఎంపీటీసీ పేర్లు లేవని, పాలకుర్తి సర్పంచ్ ఎంపీటీసీల పేర్లు ఉన్నాయని లక్ష్మీనారాయణపురం సర్పంచ్, గ్రామస్తులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. స్పందించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శిలాఫలకాన్ని మార్చాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

ఒకే వేదికపై కడియం శ్రీహరి తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్


రాష్ట్ర రాజకీయాల్లో ప్రతీసారి చర్చల్లో నిలిచే నియోజక వర్గం స్టేషన్‌ఘన్‌పూర్. రాజకీయాల్లో ఇటీవల భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఒకరంటే మరొకరికి టిక్కెట్టు దక్కాలనే నేపథ్యంలో నాకంటే... నాకే... ఎమ్మెల్యే టిక్కెట్టు అని బహిరంగంగా తీవ్ర విమర్శలు గుప్పిస్తూ ఎసరు పెట్టుకున్న వారే.. ఈ వార్ జరిగిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ సారి బీఆర్ఎస్ అధినేత ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి టిక్కెట్టు ఇచ్చారు.

సోమవారం పాలకుర్తి నియోజక వర్గ పరిధి వల్మిడి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు హరీష్‌రావు, అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్ హాజరయ్యారు. ఈక్రమంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి స్టేజీ మీద ఉండగా, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య ఎదురు పడ్డారు. ఒకరినొకరు కరచాలనం చేసుకున్నట్లు సమాచారం. ఇదంతా గమనిస్తున్న ప్రజలు ఆసక్తికరంగా తిలకించారు. అంతలోనే ఎమ్మెల్యే రాజయ్య స్టేజీ నుండి దిగి వెళ్ళిపోయారు.

కన్నుల పండుగగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పునర్ ప్రతిష్టాపన







నవతెలంగాణ-పాలకుర్తి

దక్షిణ అయోధ్యగా, భద్రాద్రిగా ప్రఖ్యాతి చెందినశ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పునర్ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంవల్మిడీలో శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయ పునర్ ప్రతిష్టాపన కార్యక్రమానికి త్రిదండి చిన్న జీయర్ స్వామితో పాటు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులు శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించి, ఆలయాన్ని ప్రారంభించారు. డోలు వాయిద్యాలతో, బతుకమ్మలతో, బోనాలతో భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా త్రిదండి చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ పురాతన ఆలయాన్ని టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం గర్వకారణం అన్నారు. ప్రాచీన ఆలయాలను పునర్నిర్మించడంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కృషి అభినందనీయం అన్నారు. వేసవిలో ఎండిపోని గుండం (జలాశయం) మునుల గుట్టపై ఉందని తెలిపారు. కులాల మధ్య స్నేహబంధం, సోదర భావం కలిగి ఉండాలని ఆకాంక్షించారు. వాల్మీకి నివాసం ఉన్న స్థానం కాబట్టే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. సీతారామచంద్రస్వామి ఆలయంతో పాటు అనుసంధానంగా ఉన్న మునుల గుట్టను అందంగా తీర్చిదిద్దాలని, తీగల వంతెనను ఏర్పాటు చేయాలని సూచించారు.

ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించిన చిన్న జీయర్ స్వామి, మంత్రి ఎర్రబెల్లి

డోలు వాయిద్యాలు, కోలాట బృందాలు, బతుకమ్మలతో ఘనంగా స్వాగతం

హాజరైన మంత్రులు హరీష్ రావు, ఇంద్రకరణ్ రెడ్డి, దయాకర్ రావు, సత్యవతి రాథోడ్



పర్యాటక కేంద్రంగా ఆదర్శంగా ఉండాలి...

పురాతన ఆలయాల అభివృద్ధితో పాటు టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న పాలకుర్తి, వల్మిడి, బమ్మెర ప్రాంతాలు దేశంలో, రాష్ట్రంలో పర్యాటక కేంద్రాలుగా ఆదర్శంగా ఉండాలని ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో అభివృద్ధి చెందుతున్న పాలకుర్తి ప్రాంతం పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుందన్నారు. వాల్మీకి గుట్టపై నివసించాడని ఆధారాలు ఉన్నాయన్నారు. సీతారామచంద్రస్వామి ఆలయంతో పాటు మునుల గుట్ట మధ్య తీగల వంతెనను నిర్మాణం చేసేందుకు హామీ ఇచ్చారు. అర్చకులను ఆదుకోవడంతోపాటు ప్రాచీనకాల ఆలయాలను కాపాడేందుకు ధూప, దీప నైవేద్యాల కింద 7 వేల ఆలయాలను గుర్తించి ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు 10000 గౌరవ వేతనాన్ని అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసి కేంద్రం నుండి 38 అవార్డులు అందుకున్న ఘనత ఎర్రబెల్లి దయాకర్ రావుకు దక్కిందన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం చేసుకుంటున్నారని తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఆలయాన్ని 75 కోట్లతో సుందరంగా తీర్చి దిద్దడం గర్వంగా ఉందన్నారు. 12 కోట్లతో భద్రాద్రి ఆలయాన్ని సీఎం కేసీఆర్ అభివృద్ధి చేశాడని పాలకుర్తి ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌ను త్వరలో పాలకుర్తికి తీసుకొస్తానని తెలిపారు. పాలకుర్తి గడ్డ ముగ్గురు మహాకవులకు పుట్టినిల్లు అని అన్నారు. పాలకుర్తి, బొమ్మెర, వల్మిడి ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి 100కోట్ల నిధులను మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, శంకర్ నాయక్, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ఆరూరి రమేష్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఆరోగ్య శ్రీ ట్రస్టు చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు, మై హోమ్ అధినేత జూపల్లి రామేశ్వర్ రావు, జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, వరంగల్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సాంబారి సమ్మారావు, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్, వీరమల్ల ప్రకాష్, ఆలయ చైర్మన్ వీరమల్ల జైహింద్, ఆలయ నిర్మాణ కర్త కోడూరు నరసింహారెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పంగ సైదులు, ఉపసర్పంచ్ నీరటి సోమయ్య, నాయకులు వీరమల్ల దేవేందర్, వీరమల్ల రాజులతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో పాలకుర్తి ముందంజ...

సోమవారం పాలకుర్తిలో 160 కోట్ల 68 లక్షలతో అభివృద్ధి పనులకు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్‌లతో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ 12 కోట్ల 25 లక్షలతో వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ఆనానికి, 39 కోట్లతో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన లింకు రోడ్లకు, 6 కోట్లతో వల్మీడీ నుండి మంచుపుల బీటీ రోడ్డు, బ్రిడ్జి పనులకు, ఏడు కోట్ల 30 లక్షలతో వల్మిడి దేవాలయం గుట్టమీదికి ఘాటు రోడ్డు నిర్మాణం, 8 కోట్ల 99 లక్షలతో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మండపం నిర్మాణం, 8 కోట్ల 18 లక్షలతో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆధునీకరణకు, 25 కోట్లతో టూరిజం హోటల్ నిర్మాణానికి, 8 కోట్ల 8 లక్షలతో పాలకుర్తిలో స్మృతి వనం నిర్మాణం, కోటి 66 లక్షలతో మిషన్ భగీరథ గెస్ట్ హౌస్ నిర్మాణం, మూడు కోట్లతో సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి, 41 కోట్ల 22 లక్షలతో పాలకుర్తి నియోజకవర్గంలో 8 చెక్ డ్యాముల నిర్మాణానికి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

అర్హులందరికీ కొత్త రేషన్ కార్డ్స్, పెన్షన్స్ ఇవ్వాలి

సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ



అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డ్స్, అన్ని రకాల పెన్షన్లు అందజేయాలని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ సీపీఎం కేంద్ర కమిటీ సెప్టెంబర్ 1 నుండి 7వరకు నిరసన కార్యక్రమాలకు ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారంజనగామ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ధరలపై ముద్రించిన కరపత్రం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి కనుకారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి కొత్తగా పెళ్లయిన వారికి కొత్త రేషన్ కార్డు అన్ని రకాల పెన్షన్స్ ఇవ్వకపోవడంతో తెలంగాణలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే ఇండ్లు ఇండ్ల స్థలాలు లేక చాలామంది పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పథకాలు అమలు చేయకుండా కొత్త పథకాలు ప్రవేశపెడుతూ ప్రజలను మభ్యపెడుతున్న కేసీఆర్ ప్రభుత్వం ఇలాంటి పద్ధతులు మార్చుకొని ప్ర జల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్రంలో అధి కారంలో బీజేపీ ప్రభుత్వం గతపది సంవత్సరాల నుండి చదువుకున్న నిరుద్యో గులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా బజారున పడేస్తున్నారన్నారు. మోడీ అధికారంలోకి వచ్చే ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడపీకే పని చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను అంబానీ, ఆదానీకి అప్పచెప్పుతూ ఉపాధిని తగ్గిస్తున్నారు. పజలకు మాయ మాటలు చెప్పి ఓట్లు వేసుకొని తర్వాత ప్రజల్ని మర్చిపోయి పాలన చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను రాబోయే ఎన్నికల్లో ఓడించి ఇంటికి పంపించాలని దేశాన్ని కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పల్లెర్ల లలిత, బోట్ల శ్రావణ్, నాయకులు పల్లెర్ల శంకర్, బూడిది అంజమ్మ, చీర రజిత, బిట్ల లక్ష్మి, గుంటుపల్లి బాలు, పాము శ్రీకాంత్, కచ్చగళ్ళ వెంకటేష్, కళ్యాణం కళ్యాణ్, మంతపురి మధు, మంద నరసిం హులు, మేడ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా గుంతలే ..!

అధ్వానంగా సాగరం క్రాస్ నుండి గర్నెపెల్లి రోడ్డు

సాగరం, తిడుగు, గర్నెపల్లి వరకు నడవని ఆర్టీసీ బస్సు

ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు

కోట్లు వెచ్చించి కట్టిన బ్రిడ్జి వృథా

నవతెలంగాణ-జఫర్‌గడ్



గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, పాలకులు ప్రభుత్వం చెపుతున్న ఆచరణలో మాత్రం కనబడుట లేదు. సాగరం క్రాస్ నుండి సాగరం, తిడుగు, గర్నపల్లి వరకు రహదారి సౌకర్యం సరిగా లేక ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. మండలంలోని సాగరం, తిడుగు గ్రామాలలో నుండి గర్నెపల్లి వరకు బీటీ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారడంతో ఆ రోడ్డులో వెళ్లే ప్రయాణికులు, వాహనాదారుడు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

అడుగు అడుగునా రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో ప్రయాణం నరకప్రాయంగా మారింది. మేము అభివృద్ధి చేస్తున్నాం అనే గొప్పలు చెప్పుకునే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ గుంతల మయంగా ఏర్పడిన రోడ్డు కనబడడం లేదా అని గ్రామస్తులు వాపోతున్నారు. రాత్రి సమయంలో గుంతలు కనిపించక పోవడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. సాగరం క్రాస్ నుండి తిడుగు గ్రామ వరకు మూడు కిలోమీటర్ల మేరకు విస్తరించి ఉండగా, రోడ్డు పూర్తిగా గుంతల మయంతో మారింది. తిడుగు నుండి గర్నెపల్లి వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. కోట్లు వెచ్చించి నిర్మించిన బ్రిడ్జి పై నుంచి టూ వీలర్స్ తప్ప పెద్ద వాహనాలు పోవడానికి ఇబ్బందిగా ఏర్పడుతుంది. పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చెప్పిన పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

ఈ మార్గం గుండా వరంగల్ దగ్గరగా ఉంటుంది :

కత్తుల రాజు, గ్రామస్తుడు



ఈ మార్గంలో వరంగల్ పట్టణం అతి సమీపంలో ఉంటుంది. ఈ రోడ్డు గుంతలు మయంగా ఉండడంతో,ఆయా గ్రామాల ప్రజలు వర్ధన్నపేట నుండి వరంగల్ పోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. తరచూ మండల కేంద్రానికి రావాలన్న తిడుగు గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతల మయంగా మారిన రోడ్డుపై ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న. పాలకులు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని ఏళ్లగా అవస్థలు పడుతున్న ప్రజాప్రతినిధులు అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే ఈ రోడ్డు మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కలకోట యాకయ్య, గ్రామస్తుడు



నిత్యం మండల కేంద్రానికి వెళ్లే రహదారి పూర్తిగా గుంతల మయంగా మారడంతో ప్రయాణం ఇబ్బందిగా, ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించవలసి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మేము అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకునే నాయకులు ఈ రోడ్డును చూసి మాట్లాడాలని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
మహబూబాబాద్
4
మంగళవారం | సెప్టెంబర్ 05, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం : సురేష్



నవతెలంగాణ-పెద్దవంగర

దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ నివాసంలో పెద్దవంగర గ్రామ కమిటీ ఎన్నిక చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్‌కు ప్రజలే బుద్ధి చెప్పాలని, ఈ ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గద్దల ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శిగా కందుల యాకరాజు, ఉపాధ్యక్షుడిగా ఎడవెల్లి సోమిరెడ్డి, కోశాధికారిగా అనపురం మల్లయ్య, సహాయ కార్యదర్శిగా నిమ్మల వీరన్న, యూత్ అధ్యక్షుడిగా చిలుక సంపత్ ఎన్నికయ్యారు.

పోతురాజు విన్యాసాలతో ఎస్ఎస్ఏ ఉద్యోగుల వినూత్న నిరసన



నవతెలంగాణ-పెద్దవంగర

సర్వశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగులు తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మండలానికి చెందిన సీఆర్పీలు సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పోతురాజు విన్యాసాలతో వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఆర్పీలు సంతోష్, నిరంజన్, రంగన్న, రమాదేవి మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా విద్యాశాఖలో సేవలందిస్తున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ సాధించుకున్న తెలంగాణలో ఉద్యోగ భద్రత కోసం పోరాటాలు చేయాల్సి రావడం సిగ్గుచేటన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను వెంటనే విద్యశాఖలో విలీనం చేస్తూ వారి ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వారికి హెల్త్‌కార్డులు,ఇన్సూరెన్స్, విధి నిర్వహణలో మరణించిన వారికి పరిహారం ఇవ్వాలని, తమ న్యాయపరమైన డిమాండ్‌లను పరిష్కరించాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.

పెంచిన అధిక ధరలను వెంటనే తగ్గించాలి..!

సీపీఐ(ఎం) నాయకుల డిమాండ్







నవతెలంగాణ-మరిపెడ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన అధిక ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) మండల నాయకులు నందిపాటి వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం అబ్బాయి పాలెం గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించటానికి ఒకటో తారీకు నుండి ఏడో తారీఖు వరకు అఖిలభారత స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందుగా గ్రామంలో పలు వీధులలో ర్యాలీ నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాల పాలనలో ప్రజలు వాడుకునే ప్రతి నిత్యవసర వస్తువుల మీద ధరలు పెంచి పేద ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. 2014 బిజెపి అధికారంలోకి రాకముందు గ్యాస్ ధర 400 రూపాయలు ఉన్న గ్యాస్ ధర ఇప్పుడు 1200 రూపాయలకు పెరిగిందన్నారు. 50 రూపాయలు ఉన్న పెట్రోల్ డీజిల్ ధరలునేడు 110 రూపాయలకు పెరిగిందని గుర్తు చేశారు. సబ్బు,ఉప్పు,మనిషి కట్టుకునే బట్టలు, నడిపే వాహనం వేసుకునే చెప్పులు ఇలా చెప్పుకుంటూ పోతే సగటు పేదవాని నిత్యవసర వస్తువు ధరను పెంచి మళ్లీ దానిపై జీఎస్టీ వసూలు చేయడం సిగ్గుచేటన్నారు. 9 సంవత్సరాల క్రితం 50 వేల కోట్ల రూపాయలతో ధనవంతుడిగా ప్రపంచంలో 638వ స్థానంలో ఉన్న గౌతమ్ అదానీ ఈ మతోన్మాద బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచ కుబేరుల సంఖ్యలో రెండో స్థానానికి ఎలా వచ్చాడనీ ఆయన ప్రశ్నించారు. కరోనా సమయంలో అనేకమంది ఆహారం దొరక్క ఉపాధి లేక జీవనం విధానం అల్లకల్లోలమైతే ఆ సమయంలో అదాని సంపద 10 రెట్లు ఎక్కువగా పెరిగింది ఎలా పెరిగిందని దుయ్యబట్టారు. కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వ పాలనలో పేదలను దోచి కార్పొరేట్ శక్తులకు పెడుతున్నా కేసీఆర్ ప్రభుత్వం ఒక్క మాట మాట్లాడకపోవడం మోదీ పాలనను సమర్థించినట్లే అవుతుందన్నారు. వెంటనే అధిక ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జినక ఎర్ర ఎంకన్న, కొండ ఉప్పలయ్య, జినక సైదులు, జామ్మూర్తి, కొండయ్య, వెంకన్న, పులమ్మ, ఉప్పలమ్మ, మాధవి, వెంకన్న, తదితరులు ఉన్నారు.

తొర్రూర్ రూరల్ : పేదలపై భారాలు మోసే ప్రభుత్వాలను గద్దె దించాలని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు అశోక్, యాకుబ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని కంటయపాలెం, గుర్తురు పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గ్రామాలలో ఆందోళనలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, సీపీఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండి యాకూబ్‌లు హాజరై మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు పెంచి సామాన్యులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గ్యాస్ ధర 500 రూపాయలు ఉంటే అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాల కాలంలో 8సార్లు గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల జీవితాలతో ఆటలాడుకుంటుందని, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 200 రూపాయలు తగ్గించి గ్యాస్ ధర తగ్గించామని సంకలు కొడుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఉప్పులు, పప్పులు నూనె, చింతపండు, తదితర రేట్లు విపరీతంగా పెంచి సామాన్యులపై మోయలేని భారం వేస్తుందని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వాలు స్పందించి పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరారు. పేదలకు మేలు చేయాల్సినటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పేదల మీద భారాలు మోపి కార్పొరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తున్నారని వారు విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మేల్కొని పేదలపై మోపినభారాలను తగ్గించాలని, అధికంగా పెరిగినటువంటి నిత్యవసర వస్తువుల ధరను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలందరినీ కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సోమిరెడ్డి, మార్క సాంబయ్య గుద్దేటి సాయిమల్లు, బోర స్వామి, తాళ్ల వెంకటేశ్వర్లు, శంకర్, ఉమగాని యాకయ్య, జితేందర్, ఎల్లయ్య, కుమార్, జెళ్ల శీను, పరశురాములు, సోమయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

గార్ల : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థత పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సీపీఎం రాష్ట్ర నాయకులు పి.సోమయ్య అన్నారు. అధిక ధరలను నియంత్రించాలని, రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో సోమయ్య మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మోడి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, నల్లధనం వెలికితీసి ప్రజల జన్ ధన్ ఖాతాలో వేస్తామని ప్రగల్భాలు పలికాడని అధిక ధరల పెరుగుదలతో దారిద్ర్యం, నిరుద్యోగం పెరుగుతుంటే ఆదాని, అంబానీ, కార్పొరేటర్‌లకు దేశ సంపదను దోచి పెడుతున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కొంత మందికి మాత్రమే పోడు హక్కు పత్రాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు, దళిత బంధు, బీసి బంధు, గృహలక్ష్మి పథకాలను కట్టబెడుతూ ప్రభుత్వ పథకాలని నీరు గార్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ పథకాల ఎంపికలో ఎమ్మెల్యే, అధికార పార్టీ నాయకుల జోక్యాన్ని తగ్గించి గ్రామ సభలు నిర్వహించి అర్హులైన లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని, వృద్ధాప్య పెన్షన్‌లు,రేషన్ కార్డులు మంజూరు చేయాలని తదితర డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారు స్వాతి బిందుకు అందజేశారు. ముందుగా స్థానిక నెహ్రూ సెంటర్ నుండి పట్టణ పురవీధుల గుండా దరఖాస్తు దారులు భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు జి.రాజారావు, వి.వెంకటేశ్వర్లు, యం.నాగమణి, బి.లోకేశ్వరావు, ఎ.వీరాస్వామి, ఆర్.శ్రీను, టి.రమా, బాబు,వి.మోహన్,ఎ.రామకృష్ణ,ఉప సర్పంచ్ కె.మహేశ్వరావు, వి.కొండయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, బాబు, మల్లయ్య, ఆర్.సాయిరాం, బి.వీరన్న పాల్గొన్నారు.

గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

ఐసీడీఎస్ సీడీపీఓ శిరీష



నవతెలంగాణ-మరిపెడ

గర్భిణీలు బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని మరిపెడ ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష సూచించారు. సోమవారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామ శివారు (పత్తికొండ తండా) అంగనవాడి కేంద్రంలోని బాలింతలు గర్భిణీలకు పోషణ్ మాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిడిపిఓ శిరీష మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు తప్పకుండా అంగన్వాడి కేంద్రాలలో పేరు నమోదు చేసుకోవాలని, గుడ్లు, పప్పు, ఆకుకూర, పాలు అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్బాయిపాలెం సెక్టర్ సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్లు బెస్త సంపూర్ణ, కామిండ్ల లక్ష్మీకాంత, మద్దోజ్ కష్ణకుమారి, ధరావత్ లలిత, అలవాల సత్యవతి, అంగన్వాడీ వర్కర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణి స్త్రీలు బాలింతలు విద్యార్థులు పాల్గొన్నారు.

వల్మిడి ఆలయ ప్రారంభోత్సవానికి తరలిన మండల వాసులు



నవతెలంగాణ-పెద్దవంగర

జనగాం జిల్లా, పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని వల్మిడిలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. వల్మిడికి వెళ్ళే వాహనాలను మండల ఇంచార్జి బియ్యల సోమేశ్వర్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, నాయకులు అనపురం రవి, ఉపసర్పంచ్ శ్రీరాం రాము, రాంపాక నారాయణ, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు చిలుక బిక్షపతి, ఆవుల సోమన్న, కూతురు అనుదీప్, ఎడ్ల సతీష్ రెడ్డి, ధర్మారపు బోనం యాకయ్య, ముత్యాల నరేష్, ఏదునూరి లక్ష్మయ్య, ఆవుల కొమురెల్లి, వల్లపు పరమేష్, దేశెట్టి మహేష్, రాపోలు దేవేందర్, శ్రీరామ్ యాకన్న, ధరావత్ బీమా, కన్నె వేణు, దీకొండ వీరబద్రీ, చిలుక వెంకన్న పాల్గొన్నారు.

శంకరన్నను మూడోసారి గెలిపించాలి : సరిత రాజన్న

నవతెలంగాణ-ఇనుగుర్తి

మహబూబాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పై పక్క ప్రణాళిక, పూర్తి అవగాహన ఉన్న ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను మూడో సారి గెలిపించి నియోజకవర్గంను ప్రగతి బాటలో నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఇనుగుర్తి బీఆర్ఎస్ ఏడవ వార్డ్ మెంబర్ గాడుదుల సరిత-రాజన్న యాదవ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు నియోజకవర్గంలో పరుగులు పెట్టాలంటే శంకర్ నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ మెచ్చి, మూడో సారి టిక్కెట్ ఇవ్వడంతో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయాభిలాశులు శంకర్ నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు.

యూత్ కాంగ్రెస ఆధ్వర్యంలో రహస్య సమావేశం..?

మండలంలో కొనసాగుతున్న వర్గాల జోరు...

నవతెలంగాణ-గూడూరు

మండలంలో కాంగ్రెస్‌లో వర్గాల జోరు కొనసాగుతుంది. గూడూరు మండలం కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు నునావత్ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేస్తున్న క్రమంలో మండలంలోని మరికొందరు కాంగ్రెస్ పార్టీలోని మరో వర్గానికి చెందిన ముఖ్య నాయకులు వట్టివాగు సమ్మక్క సారలమ్మ జాతర సమీపంలో రహస్యంగా సమావేశమయ్యారు. గత కొంతకాలంగా కాంగ్రెస్ రెండు వర్గాలుగా చీలిపోయి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.గూడూరు మండలంలోని అందరు ముఖ్య నాయకులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆశీస్సులతో టిక్కెట్ ఆశిస్తున్న డాక్టర్ మురళి నాయక్ నేతృత్వంలో మండలంలో కొందరు ముఖ్యనాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చురుకుగా పనిచేస్తున్నారు. వీరందరూ సోమవారం యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు బొల్లికొండ మధు ఆధ్వర్యంలో వట్టివాగు సమీపంలో సమ్మక్క సారలమ్మ జాతర వద్ద రహస్య సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు పాల్గొన్నారు.

హుస్సేన్ నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్ర

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నుండి బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టారు. యాత్రకు ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ గరికపాటి మోహన్ రావు, మాజీ ఎంపీ సురేష్ రెడ్డి, మహబూబాబాద్ బీజేపీ జిల్లా అధ్యక్షులు ఒద్దిరాజు రాంచందర్రావు పాల్గొని యాత్రను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు రాంబాబు, జిల్లా నాయకులు వల్లపు వెంకటేశ్వర్లు, చీకటి మహేష్, సిద్ధార్థ రెడ్డి, కాసాల శ్రీమాన్, ఇనుగుర్తి మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు పంజాల దేవరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పోలేపల్లి వెంకటేశ్వర్లు, సునీల్,జిల్లా యువ మోర్చా అధ్యక్షులు సిరికొండ సంపత్, మండల ఉపాధ్యక్షులు వల్లంల రాజేందర్, నాగరాజు, విష్ణు, బాబు, మల్లయ్య, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీరాం నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

గిరిజన హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నయని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరామ్ నాయక్ విమర్శించారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పెరుమాళ్ళ జగన్నాథం భవన్‌లో ఆంగోత్ వెంకన్న అధ్యక్షతన జరిగిన తెలంగాణ గిరిజన సంఘం 3వ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా శ్రీ రామ్ నాయక్ హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు గిరిజన హక్కులను కాలరాస్తున్నాయని ఆరోపించారు. ప్రశాంతంగా ఉన్న గిరిజన తెగల మధ్య బీజేపీ నాయకులు ఘర్షణలు పెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం గత పార్లమెంటు సమావేశంలో అటవీ సంరక్షణ చట్టం-2023ను తీసుకొచ్చిందన్నారు. దీనివల్ల అడవులపై ఆధారపడి జీవిస్తున్న కోట్లాది మంది గిరిజనులు అడవులకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగంలో గిరిజనులు కల్పించిన హక్కులపై దాడి చేస్తు గిరిజనుల సంస్కృతి, ఆచారాలను పూర్తిగా కనుమరుగు చేసేందుకు యూనిఫామ్ సివిల్ కోడ్‌ను తేస్తున్నదని ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాలు పూర్తిగా అమలు చేయకుండా గిరిజనులను మోసం చేస్తున్నదన్నారు. గిరిజనులకు గిరిజన బంధు అమలు చేస్తానని గత ఏడాది సెప్టెంబర్‌లో సీఎం కేసీఆర్ వాగ్దానం ఇచ్చి నేటికీ ఏడాది గడుస్తున్నా అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. మహబూబాబాద్ పట్టణంలో గిరిజనులు,పేదలు వేసుకున్న ఇంటి స్థలాల్లో వారికే హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శిలు బానోత్ వెంకన్న, భూక్య హరి, మాలోత్ కిషన్, సీతారాం నాయక్, శాంతి కుమార్, కిషన్, సర్పంచ్ సరోజ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీతో యాదవుల జీవితాల్లో వెలుగులు

రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర

గొర్రెల పంపిణీతో యాదవుల జీవితాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంవెలుగులు నింపిందని తెలంగాణ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు అన్నారు. సోమవారం వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన యాదవులకు మంజూరైన రెండో విడత గొర్రెలను పంపిణీ చేసి మాట్లాడారు. యాదవుల అభివృద్ధి కోసం గొర్రెల పంపిణీ చేసి వారి జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపారని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్తినేని రమా దేవి శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, ఉపసర్పంచ్ కొమ్మాల శ్రీనివాస్, బానోత్ వెంకన్న, కేశబోయిన కుమారస్వామి, బొ ల్లు ఉషయ్య, వెంకన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం : శ్రీనివాస్



నవతెలంగాణ-పెద్దవంగర

పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్ యాదవ్ అన్నారు.మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈదురు సైదులు తండ్రి వెంకటాద్రి (70) ఇటీవల మృతి చెందారు. సోమవారం బాధిత కుటుంబానికి శ్రీనివాస్ 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, అవుతాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మెరబోయిన రవి, ఎస్సీసెల్ మండల ఉపాధ్యక్షుడు గద్దల స్వామి, బచ్చు ప్రభాకర్, చిట్యాల గ్రామ పార్టీ అధ్యక్షుడు పాక శ్రీనివాస్, చిట్యాల యూత్ నాయకులు కందుల యాకయ్య, నిమ్మల వీరస్వామి, రాపోలు సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు : ఎస్పీ



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్పీ గుండేటి చంద్రమోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ చంద్రమోహన్ కురవి పోలీస్ స్టేషన్, మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్, షీ టీమ్స్ భరోసా సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. వార్నింగ్ బోర్డ్స్‌స్పీడ్ లిమిట్ బోర్డ్స్ ఉండేలా చూడాలని, రైతులు ధాన్యం రోడ్ల పైన అరబెట్టకుండా అవగాహన కల్పించాలని, పశువులను రోడ్ల పైన వదిలేయకుండా చూసుకోవాలన్నారు. అనంతరం షీ టీమ్స్ భరోసా సెంటర్‌ను సందర్శించి పని తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. సీసీ కెమెరాల పని తీరు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సీఐ సతీష్ పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై అవగాహన

నవతెలంగాణ-నరసింహులపేట

మండలంలోని పెదనాగారం గ్రామంలో ప్రజలకు మూఢనమ్మకాలు, సైబర్ క్రైంపై సైబరాబాద్ పోలీస్ జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎస్ఐ సతీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూఢనమ్మకాలు, ఆన్‌లైన్‌మోసాలు,ఫోన్‌లో అపరిచిత వ్యక్తుల పరిచయాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్న ఎమ్మెల్యే రెడ్యా

పీసీసీ సభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్

నవతెలంగాణ-నర్సింహులపేట

డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్నాడని పీసీసీ సభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు. మండలంలోని గోపతండాలో డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థి,పీసీసీ సభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్ సోమవారం మాట్లాడుతూ రెడ్యా నాయక్ నువ్వు రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్నావ్..? రాజ్యాంగం మీద ప్రమాణం చేసి చెప్పిన మాటలు అతిక్రమిస్తున్నావ్..? నీకు ఓట్లు వేసిన వారికే అందిచాలనే సంకల్పం నీకు ఉంటే నీకు రాజకీయ బిక్ష పెట్టిన కాంగ్రెస్ కుటుంబ సభ్యులకి న్యాయం చెయ్ కాంగ్రెస్ పార్టీలో సంపాదించుకున్నది ప్రజలకి పంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కళ్ళు తెరచి అర్హులైన పేద, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేసి నీ వక్రబుద్ధిని మార్చుకో లేకుంటే నీకు జరిగే నిరసన సెగలకు బదులు ఊర్లల్లో నుండి తరిమికొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దనగరం స్టేజి సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి, ఉప సర్పంచ్ రాజేందర్, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేత్రదానం చేయండి - మరో ఇద్దరికి చూపునివ్వండి

డాక్టర్ ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-మరిపెడ

నేత్రదానం చేసి మరో ఇద్దరికి కంటిచూపు నివ్వాలని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కందుకూరి ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆరోగ్య కేంద్రంలో 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ నేత్రదానం మహాదానం లాంటిదని కళ్లను పూడ్చటం కాల్చడం చేయకూడదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అపర్ణ, అప్తాల్మిక్ ఆఫీసర్ బాలాజీ, పీహెచ్ఎంకె మంగమ్మ, హెల్త్ సూపర్వైజర్లు కృష్ణ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కెనాల్ కబ్జా చేసిన వారిపై...

క్రిమినల్ కేసులు నమోదు చేయాలి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఎస్సారెస్పీ డీబీఎం 59వ కెనాల్ కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ బాబు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ గత శనివారం రోజు కెనాల్ కబ్జాకు గురి అవుతుందని అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఏఈ శ్రీనివాస్ రావు అధికారులచే కాలువకు ఇరువైపులా కొలతలు కొలిచి కాలువ కుడి భాగాన 44 ఫీట్లు ఉండాలని కానీ కాలువకు మధ్య నుండి 23 ఫీట్ల ప్రభుత్వ కెనాల్ భూమిలో కంచె తిప్పుకొని పిఎస్ఆర్ స్కూల్ యజమాన్యం కబ్జా చేసినట్లు నిరూపణ జరిగిందన్నారు. ఈ మేరకు అధికారులు మాట్లాడగా కెనాల్ భూమిలో కంచతిప్పిన వారు ఏడు రోజులలో సంజాయిషీ ఇచ్చి కంచెలను తొలగించాలని పాఠశాల యాజమాన్యానికి తెలిపారు. ఈ సందర్భంగా సుంచు సంతోష్, సురేష్ బాబులు మాట్లాడుతూ కెనాల్ భూమిని కబ్జా చేసిన పిఎస్ఆర్ పాఠశాలపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఇరిగేషన్ అధికారులు భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమే కంచెలను తొలగించాలని లేకపోతే భారీ ఎత్తున ఉద్యమాలు ఆందోళనలు చేయాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ కెనాల్ భూమిలోనే పిఎస్ఆర్ పాఠశాల ప్రవేశద్వారం కూడా ఉందన్నారు. ఈ కబ్జపై ఎంత పెద్ద వారి హస్తమున్న ఉపేక్షించేది లేదని, ఎవరు ఎన్ని బెదిరింపులకు గురి చేసిన ఊరుకునేది లేదని, ఇప్పటికే కొంతమంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని, అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు.

ఎరుకల సంఘానికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి

ఎరుకల సంఘం రాష్ట్ర నాయకుడు రాయపురం సమ్మయ్య



నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ నియోజకవర్గానికి ఎస్టీ రిజర్వేషన్ అయిన ఉప కులం ఎరుకల కులానికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని ఎరుకల సంఘం రాష్ట్ర నాయకుడు రాయపురం సమ్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు సోమవారం వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గానికి ఎస్టీ రిజర్వేషన్ కేవలం లంబాడీలకే వస్తుందని అందులో ఉపకులమైన ఎరుకల సంఘానికి కూడా ఈసారి టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి భారతమ్మ, దాసరి మహేష్, ప్రకాష్, రత్నాకర్, రాయపురం రమేష్, సుల్తానా, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్ భాజపా టికెట్‌కు దరఖాస్తు



నవతెలంగాణ-నర్సింహులపేట

డోర్నకల్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే టికెట్‌కు నియోజకవర్గ ఆశావాహులు, బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రభాస్ నాయక్ దరఖాస్తు సమర్పించారు. సోమవారం హైదరాబాద్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులతో కలిసి ఆయన దరఖాస్తు సమర్పించారు. పార్టీ చరిత్రలోనే బీజేపీ పార్టీలో తొలిసారి అభ్యర్థుల ఎంపికకు దరఖాస్తులు స్వీకరించింది. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొనతం పెంటయ్య, కురవి మండల అధ్యక్షుడు నాగరాజు, చిన్నగూడూరు మండల అధ్యక్షుడు బోయిని యాకన్న, డోర్నకల్ మండల అధ్యక్షుడు నగేష్, నర్సింహులపేట మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, మరిపెడ మండల అధ్యక్షుడు రమేష్, బిజెపి నాయకులు రెహమాన్, రెడ్డి పాల్గొన్నారు.

కేసీఆర్ పథకాలు దేశానికే రోల్ మోడల్

ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్ రావు



నవతెలంగాణ-పెద్దవంగర

కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచాయని తెలంగాణ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన దంతాలపల్లి సతీష్ కు రూ.49 వేలు విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు, బలహీనవర్గాల వారికి సీఎం రిలీఫ్ ఫండ్ వరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్తినేని రమాదేవి శ్రీనివాస్, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, ఉపసర్పంచ్ కొమ్మాల శ్రీనివాస్, కేశబోయిన కుమారస్వామి, బొల్లు ఉషయ్య, వెంకన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

బెల్లం, 20 లీటర్ల నాటు సారాయి స్వాధీనం



నవతెలంగాణ-గూడూరు

తవేరా వాహనంలో 4 క్వింటాల నల్ల బెల్లం, 20 లీటర్ల నాటు సారాయి తరలిస్తుండగా సోమవారం పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ ఎస్.బిక్షపతి తెలిపారు. మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ బి.కిరణ్ ఆదేశాల మేరకు కేసముద్రం మండలం మేగ్యతండాలో నాటుసారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించగా తవేరా వాహనంలో బెల్లం, నాటు సారాయి తరలిస్తుండగా స్వాధీనం చేసుకోని నాలుగు క్వింటాల బెల్లం, బస్తాపట్టిక, సుమారు 20లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకుని సుమారు 100లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. వాహనంను సీజ్ చేసి, కేసముద్రం మేగ్య తండాకు చెందిన భూక్యా లక్ష్మణ్, వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గణేష్ తండాకు చెందిన మునావత్ వసుందర్‌లపై కేసు నమోదు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుళ్ల సుధాకర్, నరేష్, బాలకృష్ణ, దేవేందర్ పాల్గొన్నారు.

గూడూరులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-గూడూరు

కాంగ్రెస్ పార్టీ కమిట్మెంట్ ఉన్న పార్టీ అని, మాట ఇచ్చిందటే తప్పకుండా నెరవేర్చి తీరుతుందని కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ నియోజకవర్గం గూడూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూనవత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు.

11 నుంచి అంగన్‌వాడీల నిరవధిక సమ్మె..

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలు సంపూర్ణంగా అమలు చేయాలని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేపడుతున్నామని అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. సోమవారం మండల తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులుగా, కనీస వేతనం, ప్రమాద బీమా, రిటైర్డ్ అనంతరం పింఛన్ తదితరవి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు జయప్రద, అరుణ, అన్నపూర్ణ, వెంకట నర్సమ్మ, విజయ, బాలమ్మ, హైమవతి పాల్గొన్నారు.

పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు...



నవతెలంగాణ-మల్హర్‌రావు

రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండలంలోని బొగ్గుల వాగు, తీగలవాగు, మానేరు, కుంటలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. వాడిపోతున్న పత్తి మొక్కలకు ఈ వర్షాలతో ఊపిరి పోసినట్లయింది. కొన్ని రోజులుగా ఎండ వేడిమితో అతలాకుతలమవుతున్న ప్రజలు, వరుణుడి కోసం ఎదురుచూస్తున్న రైతులు వర్షం కురవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం, సోమవారం రెండు రోజుల్లో మండలంలో 86.4 శాతం వర్షపాతం నమోదైనట్లుగా అధికారులు చెబుతున్నారు.

కూలీలకు..ఉపాధి..శిక్షణ

100 రోజులు పూర్తి చేసిన వారికి భరోసా
ఆసక్తి ఉన్న ఉపాధి రంగాల్లో శిక్షణకు కసరత్తు
మండలానికి 50 నుంచి 100 మంది...



నవతెలంగాణ-మల్హర్ రావు

జాతీయ ఉపాధిహామీ చట్టంలో జాబుకార్డు ఉన్న కూలీలు ఇప్పటివరకు మట్టి పనులే చేసేవారు. అదికూడా వందరోజులు దాటితే లభించేది కాదు. అయితే వీరికి నిరంతరం పనులు ఉండేలా స్వయం ఉపాధి రంగాలపై శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించాలని కేంద్రం ఆదేశాలు జారిచేసినట్లు తెలుస్తోంది. దీంతో అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఆసక్తి ఉన్నవారి వివరాలను సేకరిస్తున్నారు. విడతల వారీగా ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్య శిక్షణ ఇచ్చి నిరంతరం ఉపాధి లభించేలా చర్యలు చేపట్టనున్నారు.

మండలంలో మొత్తం 10,567 కూలీలు ఉన్నారు. ఇందులో 2018-19 నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు వంద రోజులు పూర్తి చేసుకున్న కూలీల కుటుంబాలు 50 ఉంటాయని అధికారుల అంచనా. వీరందరూ వ్యవసాయ సీజన్‌లో కూలి పనులు చేస్తూ వేసవిలో ప్రభుత్వం సూచించిన పనులకు పరిమితం అవుతారు. అదిలేకపోతే ఖాళీగా ఉండాల్సిందే. గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్ట్రీషియన్, ప్లంబర్, మెస్త్రి, కంప్యూటర్, అప్పడాల తయారీ, అల్లికలు, మొక్కల పెంపకం, పచ్చళ్ళు, పొడుల తయారీ ఇతర రంగాల్లో మెకానిక్, కొంతమంది ఆయా వృత్తులకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ఉపాది కూలీలకు శిక్షణ ఇప్పిస్తే మెరుగైన ఉపాధి పొందుతారని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలం నుంచి 50 నుంచి 100 మందికి తొలి విడత శిక్షణ కోసం ఆసక్తి గల ఉపాధి కూలీలను ఎంపిక చేస్తున్నారు. వంద రోజులు పూర్తి చేసిన కూలీల్లో కనీస విద్యార్హతలు ఉన్నవారిని సర్వేలు చేస్తున్నారు. తొలి విడతలో వారు ఎంచుకున్న రంగంలో శిక్షణ ఇప్పించి రుణసాయం అందించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.



సమ్మె తాత్కాలిక వాయిదా ..

డీఎంహెచ్‌ఓకు సెకండ్ ఎఎన్ఎంల రిపోర్ట్

నవతెలంగాణ-ములుగు

సెకండ్ ఎఎన్ఎంల సమ్మె తాత్కాలిక వాయిదా వేస్తూ విధుల్లో చేరుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్యకు సోమవారం రిపోర్టు చేశారు. వైద్య ఆరోగ్యశాఖలో 20 ఏండ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న సెకండ్ ఎఎన్ఎంలను యథావిధిగా రెగ్యులరైజ్, రాత పరీక్ష రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుండి సమ్మె చేపట్టినట్టు వారు తెలిపారు. ప్రభుత్వంతో పలు దఫాలుగా చర్చలు జరుపగా సెప్టెంబర్ 1న ప్రభుత్వం త్రిసభ్య కమిటీ వేస్తామని ప్రకటించి 2న సర్క్యూలర్ జారీ చేసినందుకు యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సమ్మె తాత్కాలిక వాయిదా వేస్తూ విరమిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జమున రాణి, మంజుల మాట్లాడుతూ కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న రెండవ ఎఎన్ఎంల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 1520 ఎఎన్ఎం పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తూ రాత పరీక్ష రాయాలని, ఇంగ్లీషులో పరీక్ష ఉంటుందని, 49 సంవత్సరాలు దాటిన వారికి అవకాశం కల్పించకుండా నిబంధనలు పెట్టడం దారుణమన్నారు. ఈ నోటిఫికేషన్ ను బేషరతుగా రద్దు చేసి కాంట్రాక్టు ఎఎన్ఎంలందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే కాలంలో ఆందోళన పోరాటాలు చేస్తూ మెరుపు సమ్మె చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, తిరుమల, భాగ్య, సీత, లలిత, నర్సమ్మ, రమ, సమ్మమ్మ, సులోచన, శ్రీలత, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏరోజైనా మళ్లీ సమ్మెకు సిద్ధం..

20 రోజులుగా సమ్మె చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించడానికి ముగ్గురు సభ్యులతో కమిటీ వేసినందుకు సోమవారం నుండి సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తూ విధుల్లో జాయిన్ అవుతున్నామని సెకండ్ ఏఎన్ఎంలు అన్నారు. 15 రోజుల లోపు సమస్యలు పరిష్కరించకుంటే ఏరోజైనా మళ్ళీ సమ్మెకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్,సంఘం జిల్లా అధ్యక్షురాలు పాయం సరోజన ప్రధాన కార్యదర్శి కోడి సుజాత, ఉపాధ్యక్షురాలు సిలువేరు వజ్ర, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బండి నరసయ్య, వెరైటీస్ నాయకులు ముత్యాల రాజు, పైడి బాబు, శ్యాంసుందర్, ఏఎన్ఎంలు శోభారాణి, రజిత స్వప్న, శకుంతల, తదితరులు పాల్గొన్నారు.



నేటి నుంచి 11 వరకు

రిలే నిరాహార దీక్షలు : జాక్ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నేటి నుండి 11వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు సమగ్ర శిక్ష అభియాన్ సంఘం నాయకులు తెలిపారు. సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రామ్‌కుమార్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యాశాఖ-సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయకపోవడం, కనీసవేతన స్కేల్ అమలు చేయకపోవడం, ఇతర న్యాయమైన డిమాండ్లను నేరవేర్చనందుకు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. సమగ్రశిక్షలో ఒప్పంద పద్ధతిలో వివిధ హోదాల్లో 22,000కు పైగా ఉద్యోగులు 15ఏండ్లుగా పనిచేస్తున్నారన్నారు. రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపికై ఉద్యోగ భద్రతకు అర్హత కలిగి ఉన్నామని తెలిపారు. అయినప్పటికీ నేటి వరకు ఉద్యోగ భద్రతకు నోచుకోలేదన్నారు. నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన తమను దృష్టిలో ఉంచుకొని తమ సమస్యలను ఈనెల 9న లోగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాక్ అధ్యక్షురాలు జయ వసంతలక్ష్మి ప్రధాన కార్యదర్శి తోకల వేణు, రాష్ట్ర కమిటీ సభ్యులు సహదేవ్, గౌరవ అధ్యక్షుడు చాంద్ పాషా, జాక్ నాయకులు సుదర్శన్, చంద్రకళ, సంపత్, చంద్రమౌళి, శశికల తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్-15న టెట్ పరీక్షల నిర్వహణ

భూపాలపల్లి లో 2599 అభ్యర్థుల కోసం 6 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు
144 సెక్షన్ అమలు, కట్టుదిట్టమైన భద్రత
జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

సెప్టెంబర్ 15న జిల్లాలో టెట్ పరీక్ష నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం ప్రగతి భవన్‌లో టెట్ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొని మాట్లాడుతూ... టెట్ పరీక్షల నిర్వహణ కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. సెప్టెంబర్ 15న ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5గంటల వరకు రెండవ పేపర్ ఉంటుందని అన్నారు. టెట్ పరీక్షల కోసం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 6 పరీక్షా కేంద్రాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల, సంఘమిత్ర పీజీ అండ్ డిగ్రీ కాలేజ్, శ్రీ చైతన్య పీజీ అండ్ డిగ్రీ కాలేజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తేజస్విని(గాంధీ) జూనియర్ కళాశాల, జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాల్లో ఏర్పాటు చేసామని తెలిపారు. ఉదయం నిర్వహించే మొదటి పరీక్షకు 1421మంది అభ్యర్థులు, మధ్యాహ్నం నిర్వహించే రెండవ పరీక్షకు 1178మంది అభ్యర్థులు హాజరవుతున్నారని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రం సమీపంలో జిరాక్స్ షాపులు మూసివేయాలని అన్నారు. ప్రశ్న పత్రాల తరలింపు, పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల ఏర్పాటు చేయాలని వైద్యారోగ్య శాఖ అధికారికి సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తాగునీటి సౌకర్యం ఉండే విధంగా చూడాలని అన్నారు. పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, పరీక్షా కేంద్రాల వద్దకు బస్సులు ఏర్పాటు చేయాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం ప్రహరిల వద్ద సైతం భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పేపర్ లీకేజీ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అదనపు అదనపు ఎస్పీ రమేష్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో మీడియా పాత్ర కీలకం

జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, ఐటీడీఏ పీఓ అంకిత్
ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ప్రస్తుత సమాజంలో ఎలక్ట్రాన్ ప్రింట్ మీడియా పాత్ర చాలా కీలకంగా మారిందని జెడ్పీ చైర్మన్(ఎమ్మెల్యే అభ్యర్థి) బడే నాగజ్యోతి, ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి బడే నాగజ్యోతి, పీఓ అంకిత్ హాజరై భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి సమాచారం చేరవేయడంలో వారి పాత్ర కీలకంగా ఉంటుందని, సకాలంలో సమాచారం ఇవ్వడం వల్ల వరదల సమయంలో అనేక సహాయక చర్యలు చేపట్టామన్నారు. ఐటీడీఏ పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి కార్యక్రమాలు, పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు సహకరించాలన్నారు. జర్నలిస్టులకు గృహలక్ష్మి కింద అర్హులైన వారికి ఇల్లు వచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి, సీఐ రాజు, ఎస్సై కృష్ణప్రసాద్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, పార్టీ మండలాల అధ్యక్షుడు సునీల్ కుమార్, రఘు, సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, బాదం ప్రవీణ్, కావిరి చిన్నికృష్ణ, గుడ్ల దేవేందర్, మల్లారెడ్డి, ఆయూబ్, బాదం ప్రవీణ్, శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్‌పాషా, ప్రధాన కార్యదర్శి అలువాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు నూక ప్రభాకర్, గౌరవ సలహాదారుడు సీహెచ్ వెంకన్న, వసంత రమేష్, గోవర్ధన్, శేఖర్, బోడ సత్యం, కుదురుపాక రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసగిస్తున్న అధికార పార్టీ

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-గణపురం

అధికార పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నాడని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్య నారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని సీతారాంపూర్, కొం డంపల్లి గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం సీతారాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి సత్యనారాయణరావు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సమయంలో గారడి చేస్తున్నాడన్నారు. అనంతరం వివిధ పార్టీల నుండి వచ్చిన వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో సీతరాంపూర్ గ్రామానికి చెందిన గంధం సురేష్, మల్లేష్ సమ్మయ్య, సంపత్, తిరుపతి, కొమురయ్య, చంద్రమౌళి, శంకర్, సుమన్, శ్రీకాంత్, నరేష్, అనిల్, రజినీకాంత్, రఘుపతి, ఓదెలు, రాములు, చిన్న భద్రయ్య, సాయిలు, పెద్ద భద్రయ్య, కొమురయ్య సురేష్, రాజేందర్, సురేష్, సంపత్, సాంబయ్య, కొండంపల్లి గ్రామానికి చెందిన దాసరి విజయ, దాసరి లక్ష్మయ్య, ఎడ్ల పెద్ద ఎల్లయ్య, సుంకరి రాజు, కొడారి తిరుపతి, సుంకరి కష్ణా రెడ్డి, ముత్యాల సురేష్, ఎడ్ల పెద్ద సమ్మయ్య, ఎడ్ల చిన్న మల్లయ్య, ఎడ్ల నర్సయ్య, చిత్తారి మోహన్ ఉన్నారు. భూపాలపల్లి లో గండ్ర సత్తన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని, అందుకు అహర్నిశలు పని చేస్తామని పార్టీలో చేరిన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, గణపుర వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ ఎంపీపీ రామేశ్వర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, నాయకులు జోడు ప్రదీప్, పోశాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు



నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్ర బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మల్లు స్వరాజ్యం భవనంలో టి శ్రావణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో బందు సాయిలు పాల్గొని మాట్లాడారు. అధిక ధరలను ప్రభుత్వాలు అరికట్టాలని అన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, ఉపాధి కల్పన చేపట్టాలన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశాడని గుర్తు చేశారు. ధరలు విపరీతంగా పెంచారని, పెట్రోలు, డీజిల్ వంట గ్యాస్, కిరోసిన్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచాడని ఆరోపించారు. పేదలు వాడే రైలు చార్జీలు పెంచాడని, పెద్దలు వాడే విమానం చార్జీలు పెంచలేదని అన్నారు. మోడీ కార్పొరేట్ శక్తులకు మాత్రమే ఊడిగం చేస్తున్నాడన్నారు. అంబానీ, ఆదాని, ముఖేష్ లాంటి పెద్దలకు మాత్రమే పెద్ద పీట వేస్తూ కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా చేసి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాడని విమర్శించారు. దీంతో కార్మిక వర్గానికి నష్టం జరిగిందన్నారు. మూడు రైతు వ్యతిరేక కార్పొరేట్ చట్టాలు రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చాడన్నారు. మోడీ పాలనలో పేదలపై భారాలు పెద్దలకు రాయితీలు తప్ప మరేమీ లేదన్నారు. దళితులు గిరిజనులు, మైనార్టీలనే టార్గెట్ చేసి వారి హక్కులను కాల రాస్తున్నాడని అన్నారు. రాజ్యాంగాన్ని పక్కనపెట్టి దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాడని తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా నెరవేర్చ లేదన్నారు. జీరో అకౌంట్‌దారులకు రూ.15 లక్షలు ఇస్తామని పైసా కూడా జమచేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి విభజన హామీలు కూడా అమలు చేయలేదని విమర్శించారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జాతీయ హెూదా, బయ్యారంలో ఉక్కుఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ, నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏ ఒక్కటి అమలు చేయలేదని తెలిపారు. మోడీ అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 7న జిల్లాలోని 12 మండలాల్లో నిరసన కార్యక్రమాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, కోమల, రజిత,రజిని , నాగమల్లు తదితరులు పాల్గొన్నారు.

అడవిలోకి దూసుకెళ్లిన కారు...

తప్పిన పెను ప్రమాదం





నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం నాంపల్లి వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొట్టి అడవిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో భారీ ప్రమాదం జరగకపోవడంతో తృటిలో పెను ప్రమాదం తప్పిందని బాధిత కుటుం బీకులు ఊపిరిపీల్చుకున్నారు. కారులో పోవు కృష్ణ అనే వ్యక్తి ఒక్కడే కారు డ్రైవింగ్ చేసుకుంటూ చిన్న గాయంతో సురక్షితంగా బయటపడ్డారు. బాధితుల బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం పద్మాపురం గ్రామానికి చెందిన రైస్ మిల్లు ఓనర్ పోగు కృష్ణయ్య సోమవారం తన సొంత కారులో డ్రైవింగ్ చేసుకుంటూ హన్మకొండకు వెళ్తున్నాడు. ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో కాటాపూర్ దాటి గంగారం గ్రామపంచాయతీ పరిధి నాంపల్లి బంజర మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి చెట్టును ఢీకొని అడవిలోకి దూసుకెళ్లగా కృష్ణయ్య చెవుకు దెబ్బ తగిలింది. స్థానికుల సహాయంతో తాడువాయి పీహెచ్‌సీకి వెళ్లి ప్రథమ చికిత్స పొంది మెరుగైన వైద్యం కోసం ములుగు రోడ్డు వద్ద ఉన్న అజరా హాస్పిటల్‌లో చేరాడు. కృష్ణయ్య పరిస్థితి బాగే ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించినట్టు బంధువులు తెలిపారు.

స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించాలి : స్వర్ణకారుల సంఘం

కలెక్టర్ కార్యాలయం ఎదుట ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించాలని స్వర్ణకా రుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామగిరి సదానంద చారి కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాల యం ముందు ఒకరోజు రిలే నిరాహార దీక్షలు చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్ జ్యువెలరీ షాపుల మూలంగా స్వర్ణకారులకు ఉపాధి లభించక ఆర్థికంగా వెనుకబడి చాలామంది కుటుంబాలతో సహా ఆత్మహత్యలకు పా ల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో చేతివృత్తులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని భావించి తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన విశ్వబ్రాహ్మణ ,స్వర్ణకారులకు రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా అన్యాయం జరుగు తూనే ఉందన్నారు. స్వర్ణకారుల మనుగడను దెబ్బ తీసే విధంగా కార్పొరేట్ తరహాలో నూతనంగా జ్యువ లరీ షోరూంలు విరివిగా ఏర్పడుతున్నాయన్నారు. దీంతో అనాదిగా వస్తున్న కులవృత్తులనే నమ్ముకొని, జీవిస్తున్న స్వర్ణకార కుటుంబాలకు పనులు కరువై రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. బంగారం పనులు తక్కువ అవ్వడం మూలంగా గత ఆరు నెలల్లో సుమారు 10,15 కుటుంబాలు ఆత్మ హత్యలకు పాల్పడ్డాయని తెలిపారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో అనేక స్వర్ణకార కుటుంబాలు బలవణ్మరణాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. స్వర్ణకారుల ప్రధాన డిమాండ్లను నెరవేర్చి సత్వర ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో 5మెన్ కమిటీ రిపోర్టును యథాతథంగా అమలు చేయాలన్నారు. తమిళనాడు రాష్ట్రంలో ఉన్న విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా వెంటనే స్వర్ణకార వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. జీఓ 272 (హెూమ్ డిపార్ట్‌మెంట్)ను పటిష్టంగా అమలు చేసి అందులో గల లోపాలను సవరించి స్వర్ణకారులపై జరుగుచున్న పోలీస్ వేదింపులను అరికట్టాలన్నారు. పుస్తెలు, మట్టెలు, ప్రధానపు ఉంగరాలు, లక్ష్మీరూపులు ఈ నాలుగు పనులను స్వర్ణకారులే చేసేవిధంగా కార్పొరేట్ జ్యువలరీ షాప్‌లలో గాని సాధారణ జ్యువలరీ షాపులలోగాని పుస్తె మట్టెలు అమ్మకుండా జీవో తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం భూపాలపల్లి మండల అధ్యక్షులు కటుకొజ్వల రాజు, సంఘం జిల్లా , మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ అవార్డుకు కూతురు రమణ ఎంపిక



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కూతురు రమణ నేషనల్ అవార్డుకు ఎంపికైనట్లు అవార్డు సెలక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు తాటి కంటి ఐలయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవార్డు కమిటీ నేషనల్ చైర్మన్, బహుజన సాహితీ అకాడమీ(బీఎస్ఏ) జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ హైదరాబాద్‌లో అవార్డు ఆహ్వాన పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఏటా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సాహిత్యాన్ని తీసుక పోవడం కోసం బహుజన సాహితీ అకాడమీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ కారకులు, సంఘ సేవకులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డు అందజేయనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 15వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఆలిండియా బహుజన రైటర్స్ నాలుగవ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా సేవా రత్న అవార్డు కూతురు రమణకు అందజేయనున్నట్లు తెలిపారు. ఆలిండియాలోని 27 రాష్ట్రాల నుంచి సుమారు 1000 మంది డెలిగేట్స్ కాన్ఫరెన్స్‌కు హాజరవుతారని తెలిపారు.



ములుగు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జవహర్‌లాల్ దరఖాస్తు

నవతెలంగాణ-ములుగు

బీజేపీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఆశిస్తూ సోమవారం రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ దరఖాస్తు సమర్పించారు. ములుగు గట్టమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం హైదరాబాద్ వెళ్లి పలువురు రాష్ట్ర, జాతీయ నాయకుల ఆశీర్వాదం తీసుకున్నారు. పార్టీ ఆదేశానుసారం ములుగు నియోజకవర్గం నుంచి బరిలో ఉండేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల ములుగు జిల్లాలో క్షేత్రస్థాయి నుంచి బీజేపీ బలోపేతం కావడంతోపాటు కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ నుంచి కోయ సామాజిక వర్గం వారికి టికెట్ ప్రకటించడంతో ఈసారి లంబాడా సామాజిక వర్గం నుంచి తనకు టికెట్ ఇస్తే ఖచ్చితంగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. స్వయం కృషితో ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగిన జవహర్‌లాల్ నిత్యం గ్రామాల్లో తిరుగుతూ ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. నియోజకవర్గం లోని ప్రజలకు సుపరిచితుడైన జవహర్‌లాల్‌కు టికెట్ వస్తుందని ఆయన సన్నిహితులు అంటున్నారు. దరఖాస్తు సమర్పించడానికి వెళ్లిన వారిలో సన్నిహితులు, బంధువులు ఉన్నారు.

అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్టు మృతి



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు తాళ్లపల్లి రామకృష్ణగౌడ్(42) అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడు 25ఏండ్లుగా వివిధ పత్రికల్లో పనిచేశాడు. మృతుడికి భార్య పూర్ణిమ, కుమారుడు చాణిక్య, కుమార్తె రాణి రుద్రమ ఉన్నారు. రామ కృష్ణ మృతి పట్ల భూపాలపల్లి జిల్లా జర్నలిస్టు సంఘాలు వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు.

నవతెలంగాణ
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం | సెప్టెంబర్ 05, 2023 | www.navatelangana.com

అవే నిబంధనలతో షెడ్యూల్ విడుదల చేయాలి



నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వ ఉపాధ్యాయులకు బదిలీ, పదోన్నతుల షెడ్యూల్ విడుదలైనందున, ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులకు కూడా అవే నిబంధనలతో షెడ్యూల్ విడుదల చేయాలని కోరారు. ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం రమేష్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజునాయక్ కోరారు. సోమవారం ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసి వారు మాట్లాడారు. సర్వీసులు మార్పులకు సంబంధించి ఫైలు ఫైనల్ స్టేజ్ లో ఉందని, అది పూర్తి చేసుకొని త్వరలోనే ట్రైబల్ వెల్ఫేర్ టీచర్ల బదిలీ పదోన్నతుల షెడ్యూలు విడుదల చేయనున్నట్లు ఆయన పేర్కొన్నట్టు తెలిపారు.

కాళేశ్వరంలో పోలిస్టేషన్‌లో ఇంటర్ స్టేట్ పోలీసుల సమీక్ష



నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం పోలిస్ స్టేషన్‌లో సోమవారం ఇంటర్ స్టేట్ పోలీసుల సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులోని డీఎస్పీలు పాల్గొని రాబోయే ఎన్నికల దృష్ట్యా భద్రత మరింత కట్టుదిట్టం చేసేందుకు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కాటారం డీఎస్పీ రామ్మోహన్ మాట్లాడుతూ... నక్సల్స్ కదలికలను పూర్తిగా నిలువరించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. సరిహద్దుల్లో పోలీసు బలగాలను పెంచి చెక్‌పోస్టులు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. మహారాష్ట్ర సిరోంచ డీఎస్పీ షిండే, ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర భద్రకాళి ఏఎస్పీ వైభవ్ బున్కర్ డీఎస్పీ సామ్రాట్, కాటారం, మహదేవపూర్ సీఐలు రంజిత్‌కుమార్, కిరణ్, సిరొంచ, తాల్లగడ్డ, కాళేశ్వరం, మహదేవపూర్, పలిమెల, అడవి ముత్తారం ఎస్సైలు రాజ్ కుమార్ లక్ష్మణరావు, తంసప్ రెడ్డి ఎస్ ఐ లు పాల్గొన్నారు.

అసిస్టెంట్ కలెక్టర్ సుడిగాలి పర్యటన

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ మండలంలోని పాత ఇస్సిపేట, మొట్లపల్లి గ్రామాల్లో సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. పాత ఇస్సిపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రానికి మంజూరైన ఇంకుడు గుంతను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్య పరిస్థితి, వారి ఎదుగుదల, వారికి అందిస్తున్న ఆహారం, నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత తదితర విషయాలపై అంగన్‌వాడీ టీచర్లను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ కింద ఎంపికైన మొట్లపల్లి గ్రామాన్ని సందర్శించారు. గంగిరెద్దుల కాలనీలో, జెడ్పి హై స్కూల్ నిర్మించిన కమ్యూనిటి ఇంకుడు గుంతలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని, తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో కృష్ణవేణి, ఎంపీఓ వీరస్వామి, ఏపీఓ రాము,సర్పంచ్ లు పద్మ వెంకట్ రెడ్డి, సరళ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు సునీల్, సుజాత, అంగన్ సూపర్‌వైజర్ రజిత, టెక్నికల్ అసిస్టెంట్ మహేందర్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా పాతవాహనాల విడిభాగాల వేలం

జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

నవతెలంగాణ - ములుగు

పాతవాహనాల విడిభాగాల వేలం పారదర్శకంగా జరిగిందని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో సోమవారం పాత వాహనాల విడిభాగాల వేలం కమిటీ అధ్యక్షుడిగా జిల్లా అదనపు ఎస్పీ ఏఆర్ కమాండెంట్ సదానందం, నోడల్ ఆఫీసర్‌గా జిల్లా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ సంతోష నిర్వహించారు. పలు జిల్లాల నుంచి తరలివచ్చిన ఆసక్తిదారులు వేలంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాత వాహనాల విడిభాగాలను మూడు లాట్లుగా విభజించి వేలం నిర్వహించగా నగదు రూ.73,500కు వరంగల్ ఆటోనగర్‌కు చెందిన సయ్యద్ షరీఫ్ ఉద్దీన్ సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అడ్మిన్ సతీష్, రిజర్వుడ్ ఇన్‌స్పెక్టర్ వెంకటనారాయణ, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఏఆర్ఎస్ఐ సోమయ్య ఏఆర్ఎస్ఐ రాంబాబు, కానిస్టేబుల్ జై కిషన్, భిక్షపతి, శంకర్ పాల్గొన్నారు.

కేసుల పరిష్కారం దిశగా సహకరించాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ పివిపి లలిత శివ జ్యోతి

నవతెలంగాణ -ములుగు

జాతీయ లోక్ అదాలతోలో అత్యధిక కేసులు పరిష్కరించే దిశగా న్యాయవాదులు సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ పివిపి లలిత శివ జ్యోతి కోరారు. ములుగు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం సందర్భంగా సోమవారం ములుగు న్యాయవాదులతో సమావేశమై ఆమె మాట్లాడారు. రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకునేలా అందరూ సహాయపడాలన్నారు. ప్రీ లోక్ అదాలత్ ఈనెల 2 నుంచి 9 వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి న్యాయ సలహా సూచనల కొరకు అయిననూ న్యాయ సేవా అధికార సంస్థలను ఆశ్రయించి, న్యాయ సలహాలు, సూచనలను పొందొచ్చనానరు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి మాధవి, డి రామ మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ములుగు కుమారి జె సౌఖ్య, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మేకల. మహేందర్, సీహెచ్ సత్యనారాయణ, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, న్యాయవాదులు ఎం వెంకటేశ్వరరావు, చెలుమల్ల రాజేందర్, ఓ రాజేందర్, ఎం విజయ్ కుమార్, బల్ల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.ఓ

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ ఇంచార్జి డిఎస్ వెంకన్న

నవతెలంగాణ-ములుగు

ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సకాలంలో పరిష్కారించాలని అదనపు కలెక్టర్ ఇంచార్జి డిఎస్ వెంకన్న తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీఓ కే సత్య పాల్ రెడ్డితో కలసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 40 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 16 రెవెన్యూ, 6 గృహలక్ష్మి, 8 పెన్షన్, 10 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించినవాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ వెంకయ్య, డీఎంహెచ్ఓ అప్పయ్య, బి డబ్ల్యుఓ ప్రేమలత, జిల్లా మార్కెటింగ్ అధికారిణి సుచిత్ర, డీఐఓ అప్పలనాయుడు, విద్యుత్‌శాఖ డీఈ నాగేశ్వరరావు, చీఫ్ ప్లానింగ్ అధికారి ప్రకాష్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డీసీఎస్ఓ అరవింద్ రెడ్డి, డీఎండీసీఎస్ఓ రాములు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 36 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సూచించారు.

ఓటర్ నమోదుపై కళాజాతా...

నవతెలంగాణ-వాజేడు

తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు సోమవారం వాజేడు మండల కేంద్రంలో ఓటర్ నమోదు కార్యక్రమం, సీజనల్ వ్యాధులపై ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు మన హక్కు,18 సంవత్సరాల వయసు నిండిన యువతీ యువకులు అందరూ ఓటర్ గా నమోదు చేసుకోవాలని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఓటు హక్కు మన బాధ్యత అని గుర్తు చేశారు. ఏజెన్సీ గ్రామాల్లో వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఇండ్ల చుట్టూ చెత్తాచెదారం మురుగు గుంటలు లేకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో విజయ, కళాకారులు రాగుల శంకర్, మార్త రవి, గోల్కొండ బుచ్చన్న, ఎండి రహీముద్దీన్, ఈర్ల సాగర్,కనకం రాజేందర్, అమ్మ పాట తిరుపతి, రామంచ సురేష్, రేలా కుమార్, గోల్కొండ నరేష్, గౌరవరపు రాజు, కామెర దీపక్, వాంకుడోత్ శ్రీలత, సామ్రాజ్యం శోభలు గ్రామస్తులు పాల్గొన్నారు.

6న మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం ద్వితీయ ప్లీనరీ

జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్ పటేల్



నవతెలంగాణ - ములుగు

ఈనెల 6న హైదరాబాద్‌లో జరిగే మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం ద్వితీయ ప్లీనరీ సమావేశానికి జిల్లాలో పనిచేస్తున్న మున్నూరు కాపు జర్నలిస్ట్ లు భారీ ఎత్తున తరలిరావాలని జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు పిట్టల మధుసూదన్ పటేల్ సోమవారం పిలుపునిచ్చారు. మున్నూరు కాపు జర్నలిస్టుల హక్కుల సాధనకు ఈ ప్లీనరీలో ఇండ్ల నిర్మాణం, హెల్త్ కార్డు అక్రిడేషన్ ఇన్సూ రెన్స్ కార్పొరేషన్ ఏర్పాటు, తదితర వాటిపై తీర్మానాలు చేస్తారన్నారు. తెలంగాణలో 5000 పైచిలుకు విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులు తమ హక్కులను సాధించుకోవాలని కోరారు.

రిటైర్డ్ మైనింగ్ ఉద్యోగుల నియామక సర్క్యులర్ రద్దు చేయాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి ఎంవీటీసీలో పనిచేసేందుకు రిటైర్డ్ మైనింగ్ స్టాఫ్, టెక్నికల్ ఉద్యోగుల దరఖాస్తులు ఆహ్వానిస్తూ సింగరేణి యాజమాన్యం విడుదల చేసిన సర్క్యులర్‌ను రద్దు చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే-1 గనిలో భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య ఆధ్వర్యంలో మైనింగ్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితులతో ఇబ్బంది పడుతున్న మైనింగ్, టెక్నికల్ స్టాఫ్‌కు అవకాశం ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరారు. యాజమాన్యం సర్క్యులర్‌ను ఉపసంహరించుకోకుంటే మైనింగ్ స్టాఫ్ పెద్ద మొత్తంలో ఉద్యమించాలని, సీఐటీయూ అండగా నిలుస్తుందని సిబ్బందికి హామీ ఇచ్చారు.20 ఏప్రిల్ 2021లో అన్ని జాతీయ సంఘాలతో సింగరేణి యాజమాన్యం అండర్ గ్రౌండ్‌లో అన్‌ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్‌కు అదే డెసిగ్నేషన్‌తో సర్ఫేస్‌లో పని కల్పించాలని ఒప్పందం జరిగిందన్నారు. అయినప్పటికీ యాజమాన్యం ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ సర్క్యులర్ జారీ చేయడం బాధ్యతారాహిత్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంవిటీసీలో ఇన్ స్ట్రక్టర్, స్టాచ్యుటరీ పోస్టులను ఔట్‌సోర్సింగ్ వ్యక్తులతో భర్తీ చేయడం సమంజసం కాదని అన్నారు. వెంటనే ఇచ్చిన ఉత్తర్వులను రద్దుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేటికే వన్ మైనింగ్ సిబ్బంది వెంకటేశ్వర్లు, చింతల రాజు, మహేందర్, ప్రవీణ్ కుమార్, ఆర్. వి. రావు, మహేందర్ ,రాజ్ కుమార్ ,సాదిక్,ఎస్ ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికి పోడు పట్టాలివ్వాలి : తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

అర్హులైన వారందరికీ పోడు పట్టాలివ్వాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సూదుల శంకర్, పోలం రాజేందం డిమాండ్ చేశారు. సోమవారం మహదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం ప్రకారం రైతులు అర్హులై ఉన్నప్పటికీ భూములను సర్వే చేసి, ఎఫ్ఆర్‌సీ కమిటీలు తీర్మానం చేసి పంపించినప్పటికీ పట్టాలు రాలేదన్నారు. పలిమెల మండలంలోని బోడాయి గుడానికి చెందిన ఆదివాసి నిరుపేద రైతులు 46 కుటుంబాలకు పట్టాలు రాలేదన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అనేక గ్రామాల్లో ఇదే పరిస్థితి ఉందన్నారు. పట్టాలిచ్చిన రైతులకు ఇప్పటికీ రైతుబంధు వారి ఖాతాల్లో పడని బాధితులు చాలా మంది ఉన్నారని అన్నారు. అర్హత కలిగి ఉన్నప్పటికీ పట్టాలు రాకపోవడంతో ఫారెస్ట్ అధికారుల దాడులు చేస్తారేమోనని, భూమి లాక్కుంటారేమోనని ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఎన్నికలకు ముందే పునరాలోచన చేసి సర్వే నిర్వహించిన రైతుల భూములన్నింటికీ పట్టాలు మంజూరు చేసి రైతుబంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదటే సమరశీల పోరాటాలు నిర్వహించి ప్రభుత్వానికి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఆదివాసి నాయకులు చింతల లక్ష్మణ్, సూదుల దేవయ్య, కోడి గణేష్, పెద్ది రాజు, పెద్ది లక్ష్మణ్, పెద్దల సుమన్, కోడి బాపూ తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం : గిరిజన ఆదివాసీలకు 11.50 లక్షల పోడు పట్టా లిస్తామని చెప్పి తూతూ మంత్రంగా ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొలం చిన్న రాజేందర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేఖిస్తూ మహాముత్తారం మండలంలోని పోలంపల్లి గ్రామంలో జిల్లా ఉపా ధ్యక్షుడు మానేటి బాబు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలు అడ్డుఅదుపు లేకుండా పెరుగుతున్నాయన్నారు. ఉపాధి హామీకి కేటాయింపులు కుదించడంతో కూలీల బతుకులు ఆగమాగమయ్యాయన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మోడీ హామీ ఇచ్చి ఆచరణలో విఫలమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. ఆదివాసి గిరిజనులకు ట్రైకార్ లోన్స్ ఎంపీడీవో ఆఫీసుల్లో ఎంపికైన అభ్యర్థుల పేర్లను ఆన్లైన్ చేయక మగ్గిపోతున్నాయని అన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు. బద్ది లక్ష్మి రామినేని శంకరమ్మ, ప్రమీల, మౌనిక, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

రామాలయానికి విరాళం అందజేత

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయానికి అభివృద్ధిలో భాగంగా అట్లూరి ఉదయలక్ష్మి జగన్మోహన్‌రావు రూ.10వేలు, వడ్లకొండ విజయలక్ష్మి చేరాలు రూ.10వేల116 విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్‌కు సోమవారం అందజేశారు.

వెంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు నీరాజనాలు

నవతెలంగాణ-గణపురం

మండలం లోని మైలారం గాంధీనగర్, కర్కపల్లి చెల్పూర్ గ్రామాలలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు సోమవారం నీరాజనాలు పలికారు. 5,6,7,8వ తేదీలలో జరగబోయే శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలకు అందరూ రావాలని వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతికి ఆహ్వానం పలికినట్టు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శోభయాత్ర భూపాలపల్లి పట్టణంలో ఉంటుందని, పట్టణ ప్రజలు స్వామి వారిని దర్శించుకోవలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులకు ధన్యవాదాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులుగా తనను రెండవసారి నియమించిన ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు, డీసీసీ అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డికి జిల్లా కార్యవర్గ సభ్యులు మహాదేవపూర్ మండలం సూరారం గ్రామ వాసి తులసి మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుకూలంగా శ్రీధర్ బాబు అడుగుజాడల్లో మునుముందు సేవ చేయడానికి కృషి చేస్తానని అన్నారు.

6వ రోజుకు చేరిన రేలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో ఆటో యూనియన్ అధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 6వ రోజుకు చేరుకున్నాయి. రెవెన్యూ డివిజన్ కోసం యూనియన్ అధ్వర్యంలో ఎంతటి పోరాటానికైన సిద్ధం అని వారె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎండి అక్రమ్, ఎండీ శంశిర్ కే రాము, బెల్లంపల్లి జాషువా, బెల్లంపల్లి మల్లేష్, ఎస్.కె తాజ్ హుస్సేన్, ఎండీ అజ్మత్ హుస్సేన్, అన్వర్, కాళీ మన్సూర్, అక్తర్, కోఆర్డినేటర్ బెల్లంపల్లి సురేష్ కో కన్వీనర్లు గడ్డం స్వామి, చెన్నూరి వెంకటయ్య నల్ల బుగ ధర్మయ్య, తుటిచేర్ల దుర్గయ్య ఎంఆర్పిఎస్ అధికార ప్రతినిధి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో సోమవారం పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పెద్దపల్లి జెడ్పీ చైర్మెన్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మదుకర్ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. జనగాం రాజేష్, మంథని నరేష్,మంథని అరవింద్, ఆత్కూరి సతీష్, కడారి మాస్, కడారి శ్రీదర్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు.

రుణమాఫీ సొమ్ము అందేలా చర్యలు

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

నవతెలంగాణ - ములుగు

అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ సొమ్ము అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు, లక్ష్యాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ ఇంచార్జి డిఎస్ వెంకన్న తో జిల్లా కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. రైతు రుణమాఫీ, ఆసరా ఫించన్,కారుణ్య నియామకాలు, ఇంటి పట్టాల పంపిణీ, గృహలక్ష్మి , జీఓ 59 వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగపద్మజా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గౌస్ హైదర్, కలెక్టరెట్ పరిపాలన అధికారి ప్రసాద్, ఈడిఎం దేవేందర్ , తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సమస్యలు పరిష్కరించాలి

గిరిజన దర్బార్‌లో ఐటీడీఏ పీఓ

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

గిరిజనులు సమర్పించిన వినతులపై సంబంధిత అధికారులు స్పందించి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఐటీడీఏ పీఓ అంకిత్ తెలిపారు. ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్ కు ఉమ్మడి జిల్లాలోని ఆయా గ్రామాల్లోని గిరిజనులు వివిధ సమస్యలపై దరఖాస్తులను సమర్పించారు. ఆయా మండలం నుండి 13 దరఖాస్తులు రాగా పిఓ వాటిని పరిశీలించారు. సంబంధిత అధికారులకు ఇచ్చి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

స్వచ్ఛంధంగా మండల బంద్

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పాత తాలూకా మహాదేవపూర్ మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కాటారం రెవెన్యూ డివిజన్ ను వ్యతిరేకిస్తూ తొమ్మిది రోజులుగా స్థానిక తాసిల్దార్ జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలతో పాటు మండల కేంద్రంలో మండల ప్రజలు అలాగే కుల సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టిన విషయం విధితమే. సోమవారం మండల సాధన కమిటీ మండల బంద్‌కు పిలుపునివ్వడం తో వ్యాపారస్తులు పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. వారందరికి కమిటీ కన్వీనర్లు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతాప రుద్ర వెల్ఫేర్ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ - కాటారం

మండలానికి చెందిన బందెల నాగమ్మ అనే అనాథ వృద్ధురాలు మృతి చెందగా హనుమాన్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జంగా సమ్మయ్య సమాచారం మేరకు ప్రతాపరుద్ర వెల్ఫేర్ ఫౌండేషన్ నిర్వాహకులు మెండ మల్లేష్, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు మంత్రి రాజబాబు చేయూతనిచ్చారు. సోమవారం బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం అంద జేశారు. మరోవ్యక్తి పొట్ట రమేష్ 25 కేజీల బియ్యం బస్తా అందజేశారు. ఈసందర్భంగా ఫౌండేష న్ అధ్యక్షులు మెండ మల్లేష్ మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయ కులు పొట్ట పోచయ్య, దుంపల బాపు, పంతకాని రామయ్య పాల్గొన్నారు.

చల్లా... కోవర్ట్ రాజకీయాలు మానుకో... : బీఆర్ఎస్



నవతెలంగాణ- మహదేవపూర్

అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని, లేదంటే రాజీనామా చేయాలని, కోవర్ట్ రాజకీయాలు మానుకోవాలని చల్ల నారాయణరెడ్డికి బీఆర్ఎస్ నేతలు హితవు పలికారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ అవరణలో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... చల్ల నారాయణ రెడ్డి మంథని అభివృద్ధి ప్రధాత, మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు. ఏవైనా సమస్యలుంటే అధిష్టానానికి విన్నవించుకోవాలన్నారు. పుట్ట మధుకర్ ఎమ్మెల్యేగా ఉన్నా.. లేకున్నా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా ప్రజలకు అందించిన ఘనత పుట్ట మధుకర్‌దేనని అన్నారు. చల్ల నారాయణరెడ్డి చరిత్ర ఏందో నాలుగు మండల ప్రజలకు తెలుసన్నారు. పలిమెల మండలం జంగు సిపాయి భూములు ఎస్సీ, ఎస్టీ బీసీ భూములు కబ్జా చేసిన చరిత్ర చల్లాదని, ఇతర మండలంలో కబ్జా చేసిన భూములు కాపాడుకోవడానికి పార్టీలోకి వచ్చినట్టు చెప్పారు. ఇప్పుడు ఎమ్మెల్యే శ్రీధర్ బాబు డైరెక్షన్‌లో బీఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను అయోమయంలో పడేసి కాంగ్రెస్‌కి లాభం జరిగేలా చేస్తున్నాడన్నారు. వెంటనే తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మహాదేపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రాకేష్ సీనియర్ నాయకులు అన్కారి ప్రకాష్, బీఆర్ఎస్ ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు వేమునూరి జక్కయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, చాకినరపు చంద్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు అలీమ్‌ఖాన్, ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్ నాయకులు తలారి గట్టయ్య, మెరుగు లక్ష్మణ్, శీలం లక్ష్మణ్ , మోతే సమ్మయ్య, చింతకుంట్ల సతీష్,పేట రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోజుకు 2లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలి

సీఎండీ ఎన్ శ్రీధర్



నవతెలంగాణ -కోల్ బెల్ట్

రాష్ట్ర విద్యుత్ అవసరాలు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించటం బాధ్యతగా భావించి రోజుకు రెండు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.05 లక్షల టన్నుల రవాణా చేయాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.శ్రీధర్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం నిర్వహించిన అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే మార్చి చివరికల్లా ఏడు 7.20 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించి థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రానున్న ఏడు నెలల కాలంలో ప్రతి ఏరియా ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలన్నారు. అన్ని ఏరియాలలో ఓవర్ బర్డెన్ కు సంబంధించిన కాంట్రాక్ట్ లను ఖరారు చేసినట్టు తెలిపారు. కాంట్రాక్టర్ల నుండి లక్ష్యాల మేర ఓబీ తొలగింపుకు ఏరియాలో జనరల్ మేనేజర్లు మరింత శ్రద్ధ చూపాలన్నారు. 14.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించడానికి వీలుగా ఓబీ కాంట్రాక్టర్లతో సమావేశాలు నిర్వహిస్తూ ఓబీ లక్ష్యాలను సాధించాలన్నారు. గనుల్లో నిలిచి ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉత్పత్తికి విఘాతం లేకుండా చూడాలన్నారు. సింగరేణి ఉద్యోగులకు నెల రోజుల్లో 1726 కోట్ల రూపాయల వేజ్ బోర్డ్ ఏరియర్స్, ఆ వెంటనే లాభాల వాటా రూ.700 కోట్లు, దీపావళి బోనస్ మరో 300 కోట్ల రూపాయలు చెల్లించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. మొత్తం దాదాపు 2800 కోట్ల రూపాయల వరకు చెల్లింపులు చేయనున్నామని వెల్లడించారు. సగటున ఒక్కో కార్మికుడికి సుమారు రూ.6.5 లక్షల అందుకోనున్నట్లు వివరించారు. డైరెక్టర్లు ఎన్ బలరామ్ (పర్సనల్, ఫైనాన్స్), డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం) ఎన్.వి.కె. శ్రీనివాస్ (ఆపరేషన్స్), జి.వెంకటేశ్వర్ రెడ్డి (పిఅండ్‌పి), అడ్వైజర్లు డిఎన్ ప్రసాద్(మైనింగ్), సురేంద్ర పాండే (ఫారెస్ట్రీ), ఈడీ(కోల్ మూమెంట్) జె.అల్విన్, జీఎం(కోఆర్డినేషన్) శ్రీ ఎం.సురేష్, జీఎం(సీపీపీ) జక్కం రమేష్, జీఎం(ఎంపీ),మల్లెల సుబ్బారావు, జీఎం(మార్కెటింగ్), జి.దేవేందర్, జీఎం(సీఎంసీ), మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-కాటారం

రాష్ట్రంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019 అకాడమీ క్లియర్ నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నా యని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజులు చెల్లించాలని విద్యార్థులను యజమాన్యం ఒత్తిడి చేస్తుందని, వెంటనే విద్యార్థుల బకాయిలు చెల్లించకురంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

20, 21న శిక్షణా తరగతులు : కేవీపీఎస్

నవతెలంగాణ-కాటారం

కాటారం మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగంపై జరుగుతున్న కుట్రలను, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలపై జరుగుతున్న దాడులను, మహిళలపై జరుగుతున్న దారుణాలను బట్టబయలు చేయడానికి సెప్టెంబర్ 20,21 తేదీలలో భూపాలపల్లి కారల్ మార్క్స్ కాలనీ శ్రామిక భవన్ లో జరగబోయే సామాజిక రాజకీయ శిక్షణ తరగతులకు ఆర్థిక సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని అన్నారు. ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా దళితులు ఎదగాలంటే ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం కేవీపీఎస్ కాటారం మండల అధ్యక్షుడిగా కాసిపెట కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్, మండల కార్యదర్శి అరికిల్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కాసిపేట కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీధర్, పలిమెల మండల అధ్యక్షుడు పొట్టన, దుర్గం తిరుపతి, మహాదేవపూర్ మండల బాధ్యులు రాజన్న, చందు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల గోడు పట్టించుకోని పాలకులు : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వాజేడు

గుట్టలపై ఉన్న పెనుగోలు ఆదివాసీలను కిందకు దింపే వరకు హామీల మీద హామీలు ఇచ్చి, గుట్టలు దిగాక ఆదివాసుల గోడు పట్టించుకున్న నాధుడే లేడని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండీ దావుద్ అన్నారు. సోమవారం పెనుగోలుకాలనీ సమస్యలపై ప్రదర్శన చేసి స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం దావుద్ మాట్లాడుతూ 2007లో పెనుగోల్ వాసులను గుట్ట దింపాలనే ఆలోచనతో హామీల మీద హామీలు ఇచ్చి గుట్ట దింపాక, వారు ఎలా బ్రతుకుతున్నారని చూసిన నాధుడు లేడని, పక్కా ఇల్లు, భూమికి భూమి, అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ప్రగల్బాలు పలికిన కలెక్టర్ స్థాయి అధికారులే హామీలను గాలికి వదిలేశారని అన్నారు. సారవంతమైన భూములు వదులుకొని వచ్చి ఇక్కడ కూలీ పనులకు పోతున్నారని అన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్య పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు గుగ్గిళ్ళ దేవయ్య, జజ్జరీ దామోదర్, బచ్చల సౌమ్య, రాజేష్, సారమ్మ రమణ, రాంబాబు, శ్యామల రాంబాబు, జానకమ్మ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

నవతెలంగాణ-వాజేడు

మొరుమూరు పంచాయతీ ఎస్సీ కాలనీ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సీపీఐ(ఎం) మొరుమూరు జోన్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శికి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా జోన్ కన్వీనర్ జజ్జరీ దామోదర్ మాట్లాడుతూ ఎస్సీకాలనీలో మంచి నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. సరైన అంతర్గత రోడ్లు లేవని, చిన్నపాటి వర్షానికే బురదమయమై నడవటానికి ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. అధికారులు స్పందించి సీసీ రోడ్లు మంజూరు చేయాలని, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు. కాలనీవాసులందరికి గృహలక్ష్మి పథకం ద్వారా పక్కా ఇండ్లు నిర్మించాలని కోరారు. లేదంటే పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాగరాజు, యశోద, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు ప్రాధాన్యతనివ్వాలి

డీఎస్‌పీ జిల్లా కన్వీనర్ కొత్తూరు రవీందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ రాష్ట్రంలో 93 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అన్ని రాజకీయ పార్టీలు తగిన ప్రాధాన్యత కల్పించాలని డీఎస్పి జిల్లా కన్వీనర్ కొత్తూరు రవీందర్ డిమాండ్ చేశారు. ఆయా రాజకీయ పార్టీలు తమ డిమాండ్లను నెరవేర్చాలని జిల్లా కేంద్రంలో ధర్నా రాస్తారోకోలు నిర్వహించినట్టు తెలిపారు సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీలకు కేటాయించాలనీ, దళితులకు ముఖ్యమంత్రి పదవి అప్పజెప్పాలన్నారు. క్యాబినెట్ పదవులు అంతా 93 శాతం ఉన్న బీసీ, ఎస్సీ ,ఎస్టీలకు కేటాయించాలన్నారు. ప్రభుత్వం బడ్జెట్ నిధులన్నీ 93శాతం బీసీ, ఎస్సీ ,ఎస్టీల అభివద్ధి సంక్షేమానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. చీఫ్ సెక్రటరీ నుండి ఎమ్మార్వో వరకు, డీజీపీ నుండి ఎస్ఐ వరకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీల అధికారులను నియమించాలని అన్నారు. డిమాండ్లను నెరవేర్చే వరకు నిరసన తెలుపుతామన్నారు. రాజకీయ పార్టీలను నడిరోడ్డులో నిలబెట్టి గ్రామాల్లో తిరుగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ సభ్యులు కండే రవి, రాజ్ కుమార్ ,శ్రీనివాస్, ప్రవీణ్,జితేందర్, దశరథం, సతీష్,మహర్షి , రాజబాబు, నరసింహ పాల్గొన్నారు.

జీరో హార్మ్ ప్రొడక్షన్‌కు తోడ్పడాలి : జీఎం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో శిక్షకులు చెప్పిన తరగతులు విని జీరో హార్మ్ ప్రొడక్షన్ కు తోడ్పడాలని జీఎం బళ్ళారి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని జీవీటీసీలో ప్రారంభమైన ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు ఆయన హాజరై మాట్లాడారు. ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఈనెల 4 నుండి 15 వరకు 12 రోజులపాటు జరుగుతుందన్నారు. ఎస్ఓటు జిఎం వెంకటయ్య, ఏఎస్ ఓ జిఎల్ ప్రసాద్, డీజీఎంలు మహేష్ కుమార్, రామ కృష్ణారెడ్డి, జీవి టిసి ట్రైనింగ్ సూపర్వైజర్లు చంద్ర రావు, ఆంజనేయులు ,రమేష్ కుమార్ పాల్గొన్నారు.

గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక మైన్స్ రెస్క్యూ స్టేషన్లో సోమవారం ఏరియాలోని సింగరేణి గైర్ హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు,. ముఖ్య అతిథిగా ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు హాజరై మాట్లా డారు. సింగరేణిలో ఉద్యోగం పొందడం అదృష్టమని అన్నారు. అది కూడా వారసత్వంగా తల్లిదండ్రుల నుండి అందిపుచ్చుకోవడం గర్వకారణమన్నారు. ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరైతే అటు కుటుంబానికి ఆర్థిక భరోసా, పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు, సంస్థకు లాభాలు చేకూరుతాయని అన్నారు. గైర్హాజర ఉద్యోగులు వైఖరి మార్చు కోకుంటే విధుల నుండి తొలగిస్తామని హెచ్చరించారు. కౌన్సెలింగ్‌కు ఏరియాలోని వందమంది గైర్హాజరు ఉద్యోగులను పిలవగా 37మంది మాత్రమే హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం వెంకటయ్య, ఎంజీఎం జోతి, డీజీఎం తుకారం, డాక్టర్ హరి ప్రసాద్, డివైపిఎం శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






రాజీమార్గమే రాజమార్గం


ఎస్సై ఎస్‌కె మస్తాన్


నవతెలంగాణ-గోవిందరావుపేట

రాజీ మార్గమే రాజమార్గమని పస్రా ఎస్ఐ ఎస్‌కే మస్తాన్ అన్నారు. సోమవారం మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడారు. ములుగు జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9 వరకు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులు కేసులను రాజీ కుదుర్చుకునేలా లోక్ అదాలత్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాజీ పడదగు కేసులు, క్రిమినల్, సివిల్ కేసులు, వివాహ కుటుంబ తగాదా కేసులు, ఆక్సిడెంట్ కేసులు, తదితరవి ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సంబంధిత వ్యక్తులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.





















పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలి



నవతెలంగాణ-ఖానాపురం

మండల పరిధిలోని ఉమ్మడి మంగళ వారి పేట గ్రామానికి మంజూరైన బావి పూడిక తీత పనులకు గాను బిల్లులు వెంటనే చెల్లించాలని ఏటూరు నగరం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ సెల్ ద్వారా ఐటీడీఏ పీవో అంకిత్ కి మంగళవారి పేట క్లస్టర్ బాధ్యులు వినతి పత్రం అందించారు. లేఖ లో పేర్కొన్న వివరాల ప్రకారం 2010సంవత్సరంలో ఉమ్మడి మంగళ వారిపేట గ్రామ వ్యవసాయదారులకు ఐటీడీఏ నిధుల ద్వారా బావిపూడికతీత పనులకుగాను నిధులు మంజూరు చేశారు. ఐటీడీ నిధులతో మంగళవారి పేట పరిధిలో 68 మంది వ్యవసాయ దారులు బావిపూడికతీత పనులు చేయించారు. కానీ అప్పటినుండి ఇప్పటివరకు సంబంధిత పనులకు బిల్లులు అందలేదని లేఖలో పేర్కొన్నారు. గతంలో ఐటీడీఏ పీవోగా విధులు నిర్వహించిన సర్వరాజును పలుసార్లు కలిసామని స్పందించిన అధికారులు సంబంధిత ఇంజనీర్‌లకు లేక ద్వారా తెలుపుతూ బిల్లులు చేయాలని సూచించారు. పనులు చేసి పది సంవత్సరాల కాలం గడుస్తున్న ఇంతవరకు బిల్లులు చెల్లించలేదని పేర్కొన్నారు.

హైదరాబాద్ ట్రైబల్ కమిషనర్,పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఐటీడీఏ పీ వోకి ఆదేశాలు ఇచ్చారని, కానీ 68 మంది రైతుల ఫైళ్లు ఐటిడిఏ పిఓ ఆఫీసులో లభ్యం కావడం లేదని తెలిపినట్లు వివరించారు. గ తంలో ఏపీవోగా బాధ్యతలు వహించిన వసంత నాయక్ సంబం ధిత రైతుల ఫైళ్లను మాయం చేసినట్లు పేర్కొన్నారు. అధికారులు స్పందించి 68మంది రైతులకు న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూక్యా లక్పతి, నునావత్ బిచ్య, గుగులోత్ వాల్య. భూక్య శంకర్, మూడు పటేల్, బానోత్ సక్కు,బానోత్ తేజు, ధరావత్ హేమ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అశోక్ నగర్ గ్రామ నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు సోమవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లోకి చేరారు. ఎమ్మెల్యే వారిని కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. మండలంలోని బుధరావు పేట గ్రామానికి చెందినమసీద్, షాదీఖానా ల మరమ్మత్తుల కొరకు 40లక్షల రూపాయల నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే నిధులు మంజూరు చేశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధరావుపేట మైనారిటీలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి శాలువా కప్పి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఒడిసి ఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నర్సయ్య, గ్రామసర్పంచ్ కాస ప్రవీణ్, గొర్రె కవిత రవి, తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజావాణికి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : అదనపుకలెక్టర్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 78 దరఖాస్తులను అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకాడే, శ్రీవత్స స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే మాట్లాడుతూ ప్రజావా ణికి వచ్చిన వినితులను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలోఆర్డీవో వాసుచంద్ర, డీఆర్డీఓ పీడీ సంపత్‌రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మభ్యపెట్టేందుకే టీఆర్ఎస్,టీజేపీల పరస్పర విమర్శలు



నవతెలంగాణ-మట్టెవాడ

కేంద్ర,రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, ప్రజలను మభ్యపెట్టేందుకే ఆ రెండు పార్టీల నాయకులు పరస్పరం విమర్శించుకుంటున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం వరంగల్ శివనగర్ లోని సిపిఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్‌లో పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం దండు లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు అంతర్గతంగా సహకరించు కుంటాయని, పరస్పర ప్రయోజనాల ను కాపాడుకుంటాయని అన్నారు. రాష్ట్రంలో బీజేపీకి ఎవరూఓటు వేసే పరిస్థితి లేదని గ్రహించే బీజేపీని రక్షించే పనిని మోడీ ఆదేశాలతో కేసిఆర్ చేపట్టారని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలు కలిసే పనిచేస్తాయని, ఆ పార్టీల భాగస్వామ్యం రాష్ట్రానికి, దేశానికి ప్రమాదకరం అని అన్నారు. బీజేపీకి కేసిఆర్ అనుకూలంగా మారడం వల్లనే కమ్యూనిస్టులు దూరం అయ్యారని, అంతర్గతంగా జట్టు కట్టిన ఆ పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని అన్నారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసిఆర్ గడిచిన తొమ్మిదేళ్ళుగా ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారని, ప్రజలు వారికి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

ఈ నెల 8న అధిక ధరలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్ మియా,పనాస ప్రసాద్, కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్,బుస్సా రవీందర్, గన్నారపు రమేష్,తోట చంద్రకళ,గుంపెల్లి మునీశ్వరుడు, వీరగోని శంకరయ్య, సంగి ఎలేందర్, గుండె బద్రి, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల బలోపేతం ప్రభుత్వ ధ్యేయం : అరూరి

నవతెలంగాణ-వర్ధన్నపేట



మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టా రని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని నల్లబెల్లి చెరువులో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి రూ.4లక్షల 24వేల 400 విలువగల, రూ.2లక్షల 58వేల ఉచిత చేప పిల్లలను వదిలారు. అనంతరం ముదిరాజ్ కమ్యూ నిటీ హాల్ భవన నిర్మాణానికి సంబంధించిన రూ.10లక్షల ప్రొసీడింగ్ కాపీని గ్రామస్తులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలో మత్స్యకార్మికుల కష్టాలు తీరాయని వారు ఆర్థికంగా ఎదిగాలని, డబ్బులు పెట్టి చేప పిల్లలను పెంచే స్తోమత లేని వారికి వందశాతం సబ్సిడీతో ఉచి తంగా చేప పిల్లలను పంపిణి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని తెలి పారు. దేశంలో ఏరా ష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు తెలిపారు. మత్స్య కార్మికుల కోసం సొసైటీ ఏర్పాటు చేసి హక్కులు కల్పించిన ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణ రాష్ట్రమేనన్నారు. చేప పిల్లల పెంపకం ద్వారా మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ అప్పారావు, జడ్పీటీసీ మార్గం బిక్షపతి, వైస్ ఎంపీపీ సోమలక్ష్మి, సర్పంచ్ ముత్యం దేవేంద్ర సంపత్, ఎంపీటీసీ దుద్యాల జ్యోతి మాధవరావు, పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖబర్దార్ తీన్మార్ మల్లన్న : టీజేఎస్

నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఉద్యమ రథసారధి తెలంగాణ ఉద్యమం కోసం సబ్బండ వర్గాలను ఏకం చేసిన యోధుడు ప్రొఫెసర్ కోదండరాంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న ఖబర్దార్ అని తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలిశాల రాజేష్ హెచ్చరిం చారు. సోమవారం కలిసేలా రాజేష్ విలేకరులతో మాట్లాడుతూ జోకుల వార్తలు చెప్పుకునే మల్లన్న ఇప్పుడు క్యూ న్యూస్ ఛానల్ పెట్టిప్రొఫెసర్ కోదండరాం సార్ గు రించి మాట్లాడడం సిగ్గుచేటు అని అన్నారు . ప్రొఫెసర్ కోదండరాం కాలు గోటికి కూడా నువ్వు సరిపోవని ప్రొఫెసర్ కోదండరాంను విమర్శించే స్థాయి నీకు లేదని పిచ్చిపిచ్చి వేషాలు వేయవద్దని హెచ్చరించారు . ఎక్కడ ఎలక్షన్స్ వస్తే అక్కడ నేను పోటీ చేస్తా అని వెళ్లి నువ్వు కోదండరాం గురించి మాట్లాడతావా తెలంగాణ జన సమితి పార్టీలో జెండాలు పట్టుకొని తిరిగినప్పుడు తెలియదా అని విమర్శించారు.

బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు

నవతెలంగాణ-నెక్కొండ



ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బిజెపి ఎజెండా, సిద్ధాంతాలు లేకుండా ముందుకు సాగుతున్నాయని, తెలంగా ణలో ప్రజలకు అభయమిచ్చే, అండగా నిలిచే ఏకైక పార్టీ గా బిఆర్ఎస్ నిలుస్తోందని అప్పల్‌రావపేట ఎంపీటీసీ యాసం రమాదేవి అన్నారు. అప్పల్‌రావుపేట గ్రామానికి చెందిన కాం గ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన 40 కుటుంబాలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే పెద్ది ఆహ్వానించారు. ఎంపీటీసీ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు నియోజకవర్గంలోని ప్రజలు ఆకర్షితులై గులాబీ గూటికి చేరుతున్నారన్నారు. కేసిఆర్ సర్కారుతోనే అభివద్ధి సాధ్యమవుతుందని జనం బలంగా నమ్ముతున్నారన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను దరిచేర్చిన ఘనత బిఆర్ఎస్ కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ వైస్ చైర్మన్ యాసం బాలకృష్ణ ,గ్రామ పార్టీ అధ్యక్షులు దామోదర్, కొయ్యడ శ్రీనివాస్, రమేష్, వెంకన్న, బిక్షపతి, కె. సాంబయ్య, శ్రీనివాస, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఏడుగురి ఎంపిక

నవతెలంగాణ-నెక్కొండ రూరల్









సెప్టెంబర్ 5న ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యా రంగంలో ఉత్తమ సేవలం దించిన ఉపాధ్యాయులను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా విద్యాశాఖ ఎంపిక చేసి సోమవారం ప్రకటించింది. సర్వేపల్లి రాధాక్రిష్ణ జయంతిని పురస్కరించుకుని విద్యాశాఖ ప్రకటించిన ఉత్తముల్లో నెక్కొండ మండలం నుంచి ఏడుగురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంపికవ్వడం విశేషం. పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు టి.ప్రసాద్, చిన్నకొర్పోలు ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు బి.ఈర్య నాయక్, అప్పల్‌రావుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో సాంఘీకశాస్త్రం ఉపాధ్యాయురాలు కె.భూలక్ష్మీ, సాయిరెడ్డిపల్లె ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు ఎన్.ధనలక్ష్మీ, పెద్దకొర్పోలు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సి హెచ్.రామక్రిష్ణ, వి.రాంమోహన్, చంద్రుగొండ జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఏ. లోకేశ్వర్‌రావులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపికైన వారిలో ఉన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను పిఆర్‌టీయు మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాలోతు ప్రతాప్‌సింగ్, కర్ర యాకుబ్‌రెడ్డి, పీఆర్‌టీయు రాష్ట్ర నాయకులు ఉండ్రాలి సృజన్‌తేజ, గురిజాల శ్రీధర్‌రెడ్డి, సభ్యులు ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించి ప్రశంసించారు.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఏడుగురు ఉపాధ్యాయులను ఆ పాఠశాలల హెచ్ఎంలు శ్రావణ్‌కుమార్, యుగేందర్, శ్రీధర్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఉత్తమఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను మంగళవారం వరంగల్ లో జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్, డిఈఓ అవార్డులతో సన్మానించనున్నారు.

చెక్కుల పంపిణీలో రైతుల అగచాట్లు

పంట నష్టపోని రైతులకు పరిహారం చెక్కులు ఇచ్చిన వైనం

నవతెలంగాణ-ఖానాపురం



రైతులు బాధపడాల్సిన పనిలేదు.. అందరినీ ఆదుకుంటాం...' అంటూ సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన హామీ వర్షపు వరదల్లోనే కొట్టుకుపోయినట్లు అయింది.. గత మార్చి నెలలో కురిసిన అకాల వర్షాల కారణంగా సర్వంకోల్పోయిన రైతులను ఆదుకుంటామని ఎకరాకు పదివేల చొప్పున నష్టపరిహారం అందిస్తామన్న ప్రభుత్వం వాస్తవ పంట నష్టం జరిగిన రైతులకు అందించడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే సోమవారం పంట నష్టం పరిహార చెక్కులను ఖానాపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో అధికారులు ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున రైతులు తరలిలాడంతో కొంతమేర తోపులాట జరిగింది. అనంతరం రైతులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికారులు నష్టపోయిన పంటలను పరిశీలించారు. నష్టపోయిన రైతులను ఫోన్ల ద్వారా కూడా ఎంత నష్టం జరిగిందని అడిగి తెలుసుకున్నారు.

కానీ అసలు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం రాకుండా ఏమి నష్టపోకుండా ఉన్న రైతులకు పంటనష్టం పరిహారాలు అందుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మాటలు నీటిమూటలుగానే మిగిలాయి. అధికవర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడం మానేసి పంట నష్టపోని రైతులకు నష్టపరిహారం చెల్లించడంతో బాధిత రైతులు ఆగ్రహించారు. వ్యవసాయ అధికారులకు పలు రైతులు పలుమార్లు ఫోన్ ద్వారా సంప్రదించిన స్పందించడం లేదని అన్నారు. రైతుల నష్టపరిహారాల జాబితాను చూపించకుండా అధికారులు జాప్యం చేస్తున్నారని తెలిపారు. క్లస్టర్ వారిగా పంట నష్టపోయిన రైతుల వివరాలు అందించి తేదీల వారీగా చెక్కుల పంపిణీ చేయాలని కోరారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా అందరూ రైతులు ఒకేసారి గుమి కూడడంతో రైతులు అనేక అగచాట్లకు గురికావాల్సిన పరిస్థితి ఎదురవుతుందని తెలిపారు.

హైదరాబాద్ టిడిపికి ధర్నాకు తరలిన నేతలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్వర్యంలో ప్రభుత్వ హామీలు-వైఫల్యాలపై నిరసనగా ఈ రోజు హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద మహాధర్నా కార్యక్రమానికి వర్షాన్ని లెక్క చేయకుండా టిడిపి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ యం.డి రహీమ్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ టిడిపి నేతలు హైదరాబాద్ కి ధర్నాకు వెళ్లి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి హరిదాస్యం సురేష్, రాష్ట్ర టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి కుసుమ శ్యామ్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కొంగర ప్రభాకర్, నాయకులు దావా సుధాకర్, దుబ్యాల కృష్ణ, బైరీ శేషాద్రి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఒకే రోజు రెండు పరీక్షలు

పరీక్ష తేదీలను మార్చాలంటున్న విద్యార్థులు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

సెప్టెంబర్ 8 ,13 రాష్ట్రవ్యాప్తంగా టీఎస్పీఎస్సీ జె ఎల్ పరీక్ష షెడ్యూల్ వెలువరించగా అదే రోజు కేయూ పరిధిలో ఎల్ఎల్బి సిక్స్ సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తుండడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు రాష్ట్రవ్యాప్తంగా జే యల్ పరీక్షకు సన్నద్ధమయ్యే విద్యార్థులు ఎల్ఎల్బి సిక్స్ సెమిస్టర్ పరీక్షలకు హాజరు కావడం కుదరదు జేఎల్ పరీక్ష నిర్వహించే రోజులలో ఎల్.ఎల్.బి సిక్స్ సెమిస్టర్ పరీక్ష తేదీని వాయిదా వేయాలని ఎల్.ఎల్.బి విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమం లో లా విద్యార్థులు మునీర్ ,ప్రభు చరణ్, సిహెచ్ రాజు, అన్వేష్ ,పాష తది తరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-కెయు క్యాంపస్

తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ డిమాండ్ చేశారు సోమవారం రోజున కాకతీయ విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవనం ముందు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్ జెఎసి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది దీనికి దీన్ని ఉద్దేశించి డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ మాట్లాడుతూ గత 128 రోజుల నుంచి వివిధ రకాలుగా ఆందోళన పోరాటాలు చేస్తున్న కానీ ప్రభుత్వం దిగిరాకపోవటం మూలంగా గత్యంతరం లేని పరిస్థితులలో ఈ టెంట్ వేసి నిరసనలు తెలియజేయాల్సిన పరిస్థితి ఏర్పడ్డాదని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చిర్రా రాజు , ఆర్డి ప్రసాద్, జరుపుల చందులాల్, నరసింహారావు, అనిల్, మధుకర్ రావు, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ వీణ, డాక్టర్ మధు శ్రీ, తూర్పాటి వెంకటేష్, మంజుల, సత్యజుల, వాణిశ్రీ ,డాక్టర్ కల్పన, డాక్టర్ విజయ్ కుమార్, రాజేష్ రెడ్డి దయాకర్ డాక్టర్ గడ్డం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ భూ బాధితులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-సుబేదారి

ఎస్సీ భూ బాధితులకు న్యాయం చేయాలని జీ డబ్ల్యూ ఎమ్ సి 55 డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం వారు అదనపు కలెక్టర్ మహేందర్ జీ కి వినతి పత్రాన్ని అందించారు. తదనంతరం వారు మాట్లాడుతూ 55వ డివిజన్ లో భీమారం, కోమటిపల్లి ఎస్ సి మాదిగ కులమునకు చెందిన దళితులు భీమారం గ్రామ రెవెన్యు పరిధిలో కత్తి గుట్ట భూములు సుమారు 83 మందికి జీవిన ఉపాధి కోసం అప్పుటి ప్రభుత్వం సర్వే నెంబర్ 340, 350 లో గల భూమి 1986లో ప్రభుత్వం పట్టా పాస్ బుక్కలు ఇచ్చియున్నారు. ఈ భూమిని సుమారు 11 మందికి ఓ ఆర్ ఆర్ రింగ్ రోడ్డు కు ప్రభుత్వం తీసుకున్నారు. అట్టి వారికి నష్టపరిహారం డబ్బులు చెల్లించిన్నారు. ఆరే విధంగా మిగత వారికి కూడా తెలంగాణ పాస్ పట్ట పుస్తకాలు ఇప్పించి వారి కుటుంబాలకు న్యాయం చేయాలని జక్కుల రజిత వెంకటేశ్వర్లు కోరారు

గత ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలి



ఏఐకెఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంస రెడ్డి

నవతెలంగాణ-సుబేదారి

గత ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని ఏఐ కెఎ ఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయిన గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అఖిలభారత రైతు సమాఖ్య, అల్ ఇండియా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ , అఖిలభారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య, అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య రాష్ట్ర కమిటీ ల పిలుపుమేరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ కి మెమోరాండం సమర్పించిన అనంతరం అఖిల భారత రైతు సమాఖ్య ఏఐకేఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిన ఉపాధి పనులు అందుబాటులో లేని విద్యా వైద్యం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వర్షాలు లేక వేసిన పంటలు ఎండిపోయి పరిస్థితి వచ్చిందని ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎంసిపిఐ (యు)తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర కమిటీ తరపున ప్రభుత్వాన్నీ డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రజాతంత్ర యువజన సమైక్య జిల్లా అధ్యక్షులు నీల రవీందర్ కార్మిక రంగం జిల్లా కన్వీనర్ మొగిలి శ్రీనివాస్ రావు ప్రజా సంఘాల నాయకులు వక్కల కిషన్ ఓదయ్య , జూలూరి హిందూ, లావణ్య, మణిమాల, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఐలయ్య కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నె ఐలయ్య సోమవారం ఉదయం ఆక్సిడెంట్ లో ప్రమాద వశాత్తూ మతి చెందగా కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ నాయకుడు కె.ఆర్ నాగరాజు ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిమిరెడ్డి కష్టారెడ్డి, వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోషాల వెంకన్న, మాజీ జెడ్పిటిసి కమ్మగోని ప్రభాకర్, మహమ్మద్ అక్బర్, బాల్నే రాజు, వడ్లకొండ ఎంపీటీసీ రేవతి, మాజీ సర్పంచ్ జుట్టు కొండ నరసయ్య, జుట్టు కుండ రమేష్, ఎస్సీ సెల్ మండల్ కన్వీనర్ నరుకుడు రవీందర్, సోమారం ఎంపీటీసీ సరోజన, వడ్లకొండ బూత్ కన్వీనర్ వెంకన్న, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, సోమారం గ్రామ పార్టీ అధ్యక్షుడు పంతులు నాయక్, శ్రీనగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రామారావు, చౌటపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు గడ్డం జనార్ధన్, చౌటపల్లి సొసైటీ డైరెక్టర్ చాంప్లా నాయక్ , వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ము రమేష్ మరియు గ్రామ పార్టీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్వాధీనం

నవతెలంగాణ-ఖానాపురం

అక్రమంగా నిల్వ ఉంచిన 12 లీటర్ల గుడంబాను పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన మండలంలోని మనుబోతుల గడ్డ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై మాధవ్ గౌడ్ అందించిన వివరాల ప్రకారం విశ్వనీయ సమాచారం మేరకు మండలంలోని మనుబోతుల గడ్డ గ్రామంలో సోదాలు నిర్వహించగా గుగులోతు శాంతమ్మ నివాసంలో అక్రమంగా నిల్వ ఉంచిన 12 లీటర్ల గుడుంబాని గుర్తించి స్వాధీనపరచుకొని సంబంధిత వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా: ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-ధర్మసాగర్

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటారని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద సోమవారం కార్యకర్తల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. బంగారు తెలంగాణలో భాగంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నియోజకవర్గంలోని అనేక సంక్షేమ ఫలాలను అమలు చేయడం మా బాధ్యత అన్నారు. దీనికి కొందరు అజాత శక్తులు ఓర్వలేక తప్పుడు ప్రచారాలు కొనసాగిస్తూ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. నాపదవీ కాలం జనవరి 17 వరకు కొనసాగుతుందని, సీఎం కేసీఆర్ మధ్యలో అసెంబ్లీని రద్దు చేస్తే తప్ప అప్పటివరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజా ఉపయోగకరమైన అన్ని పనులను నిర్వహించే బాధ్యత నాదేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నియోజకవర్గంలో కొందరు వ్యక్తులు పిల్ల పుట్టకముందే కుల కుట్టడం జరుగుతుందనే చందంగా ప్రజలలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను మానుకోవాలని లేదంటే రాబోయే రోజుల్లో ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ప్రజలు ఇలాంటి వార్తలకు అభద్రత భవానికి కురుగాకుండా అలాంటి తప్పుడు ప్రచారాలు చేసేవారి సవాళ్లను ఎదుర్కొని తిప్పుకొట్టడానికి ప్రయత్నాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.నియోజకవర్గంలో ప్రజల్లో ఉంటూ వారి సాధక బాధకాలకు అందుబాటులో ఉంటానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం సోమదేవరపల్లి గ్రామంలో సింగరేణి భూపాల్ పల్లి ఏరియా ఏజీఎం గా విధులు



నిర్వహించిన చిలుకూరి రవీందర్ మృతిచెందగా వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి, వారి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కుటుంబానికి మన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్ మునిగేల రాజు, మాజీ ఎంపీపీ రాజుగారు రఘు, కొలిపాక రమేష్,కొట్టే పద్మయ్య,బొడ్డు సోమయ్య, బొడ్డు ప్రతాప్, బొడ్డు ప్రేమ్‌రాజ్, రమణాకర్, దయాకర్, జయకృష్ణ, మైస ఉపేందర్, ఆరోగ్యం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల కౌన్సిలింగ్ సజావుగా నిర్వహించాలి: టీఎస్ యూటీఎఫ్



నకిలీ ధ్రువపత్రాలు సమర్పించే వారిపై తగు చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ జిల్లాలో ప్రస్తుతం నిర్వహిస్తున్న బదిలీలు ,పదోన్నతుల కౌన్సిలింగ్ ను ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా సజావుగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యుటిఎఫ్) డిమాండ్ చేసింది. సోమవారం టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం సదాశివరెడ్డి, పెండెం రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ నేతృత్వంలో హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ హై కి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పదోన్నతులు, బదిలీల సీనియారిటీ జాబితాలో తప్పులు లేకుండా చూడాలని మెడికల్ బోర్డు మరియు సదరం సర్టిఫికెట్లను క్షుణ్ణంగా పరిశీలించాలని బోగస్ సర్టిఫికెట్ సమర్పించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని, స్పౌజ్ కేటగిరిలో గతంలో వాడుకున్న వారిని గుర్తించాలని, బదిలీలు, పదోన్నతులలో అన్ని ఖాళీలను చూపించాలని డీఈఓకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్, జిల్లా కార్యదర్శి సిఎస్ఆర్ మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురుపూజోత్సవ వేడుకలు

ఉత్తమ గురువులుగా 49 మంది ఎంపిక
హనుమకొండ జిల్లా డీఈవో అబ్దుల్ హై

నవతెలంగాణ- హన్మకొండ

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో నేడు(మంగళవారం) గురుపూజోత్సవ వేడుకలు సాయంత్రం 4 గంటలకు నిర్వహించబడుతాయని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ హై తెలిపారు. జిల్లావ్యాప్తంగా 49 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసామని అయిదుగురు ప్రత్యేక సభ్యులచే పారదర్శకంగా ఎంపిక జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం జరుగుతుందని కాబట్టి ఎంపిక కాబడిన ఉపాధ్యాయులంతా సకాలంలో హాజరై సన్మానాన్ని పొందాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ హై తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయుల జాబితా..

కాసిడి అశోక్ రెడ్డి, ప్రిన్సిపల్ టి ఆర్ ఐ ఇ ఏస్ హసన్ పర్తి, బి సంధ్యారాణి జిహెచ్ఎం జీఆర్ జడ్.పి.హెచ్.ఎస్ మడికొండ, చిట్టి పల్లి ప్రకాష్ రావు జిహెచ్ఎం జెడ్పిహెచ్ఎస్ చర్లపల్లి వి, అచరిత, పిజిటి గణితం ఎలుక తుర్తి ఆర్ఎన్ ఉమాదేవి స్కూల్ అసిస్టెంట్ తెలుగు జడ్పీహెచ్ఎస్ నారాయణగిరి ఏ నరేందర్ స్కూల్ అసిస్టెంట్ తెలుగు జడ్.పి.హెచ్.ఎస్ పెద్ద కోడెపాక ఎన్ వి సత్యప్రసాద్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ సి హెచ్ ఎస్ వడ్డేపల్లి) జి శ్రీధర్ స్కూల్ అసిస్టెంట్ సోషల్ జడ్పిహెచ్ఎస్ కొత్తకొండ జి శ్రీనివాస్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ సోషల్ జడ్.పి.హెచ్.ఎస్ సింగారం బి నరసింహారెడ్డి స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్, జిహెచ్ఎస్ వడ్డేపల్లి బి నాగ ప్రభాకర్ శాస్త్రి, స్కూల్ అసిస్టెంట్, బయోసైన్స్ జడ్పిహెచ్ఎస్ అంబాల ఎండి రాజ మహమ్మద్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ జడ్పిహెచ్ఎస్ నడికుడ టి సోమయ్య స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ జెడ్ పి హెచ్ ఎస్ ఊరుగొండ జి ఎల్ ఎస్ ప్రశాంతి, స్కూల్ అసిస్టెంట్, ఫిజికల్ సైన్స్ జడ్పిహెచ్ఎస్ సాయిపేట్ కె శ్రీమతి, స్కూల్ అసిస్టెంట్, బయోసైన్స్, జెడ్ పి హెచ్ ఎస్ తరాలపల్లి డి శైలజ, స్కూల్ అసిస్టెంట్ ,మ్యాథ్స్, జి హెచ్ ఎస్ కాజీపేట సయ్యద్ ఫాతిమా జహీరా, స్కూల్ అసిస్టెంట్ సోషల్, జడ్పిహెచ్ఎస్ భీమారం బి శంకర్ స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ జి రామచంద్రన్, స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ ,జడ్పిహెచ్ఎస్ అచ్చంపేట అమీన అక్తర్ ఎస్జిటి



,జిహెచ్ఎస్ కాజీపేట కే యమునా దేవి, ఎస్ జి టి ఎస్ వడ్డెర కాలనీ ఖాజీపేట్ బి శ్యాంసుందర్, ఎస్ జి టి, ఎస్ తక్కలపాడు23) జి ప్రభాకర్ ఎస్జిటి పిఎస్ భీమారం ఆర్ మోహన్, ఎస్జిటి ఎంపియుపిఎస్ ఎలుకతుర్తి కే సోమయ్య ఎల్ పి టి జడ్పీహెచ్ఎస్ ,నాగారం, పి పరంజ్యోతి యుపిఎస్ మునిపెల్లి ,బి భగవాన్ రెడ్డి ఎస్ జి టి యుపిఎస్ వెంకటాపూర్ , బి రవికాంత్ ఎల్ పి హెచ్ జెడ్పిహెచ్ఎస్ నీరుడు పల్లి , బి సతీష్ కుమార్ ఎస్ జి టి ఎంపీపీ ఎస్ సోమిడి, జి సికిందర్ ఎస్జీటీ ఎంపీపీ ఎస్ హుస్నేన్ పల్లి , ఎం సువర్ణ ఎస్జిటి ఎంపీపీ ఎస్ కమలాపూర్ , టి రమేష్ రావు, ఎస్ జి టి జిపిఎస్ కాజీపేట , సయ్యద్ ఎస్జిటిఎస్ మచిలీ బజార్ , ఆర్ విజయ ఎస్ జి టి ఎంపీపీ ఎస్ భీంపల్లి ,ఎం మణెమ్మ ,ఎస్ జి టి ఎస్ దలివాడ పర్కాల్ , కే మమత ఎస్జిటి ఎంపియుపిఎస్ పోచారం , కే రాజేందర్ ఎస్ ఏ ముస్తఫాబాద్ , ఎం రాజన్న ఎస్జిటి ఎంపీపీ ఎస్ నడికుడ, ఏ ప్రభాకర్ పీఈటి జడ్పిహెచ్ఎస్ ఎల్లాపూర్ , అజిత్ ఫాతిమా జిపిఎస్ మచిలీ బజార్ వి , నరేందర్ బాబు ఎల్ పి హెచ్ పెరుమాళ్ళగూడెం , ఏ శ్రీధర్ ఎస్ జి టి ఎంపిపిఎస్ జోదంపల్లి , టి అశోక్ ఎస్జిటి ఎంపీపీ ఎస్ వరికోల్

ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ నుండి

ఎం సంపత్ రెడ్డి కరస్పాండెంట్, విశ్వశాంతి హై స్కూల్, కాజీపేట ఎస్ రాజు కరస్పాండెంట్, కేశవ విద్యానికేతన్ కంటాత్మకూర్ కె ఆదిరెడ్డి ,కరస్పాండెంట్ ఎస్ఆర్కే హై స్కూల్ ,ముల్కనూర్ పి అనిల్ కుమార్, కరస్పాండెంట్, కారుణ్య హై స్కూల్ ,హనుమకొండ డి రమేష్ కరస్పాండెంట్ ,సాయి చైతన్య హై స్కూల్ శనిగరం, కమలాపూర్ సిహెచ్ శ్రీనివాస్ కరస్పాండెంట్, ఎస్ వి ఎన్ హై స్కూల్ కాజీపేట.

కేసీఆర్ ప్రభుత్వానికి నూకలు చెల్లాయి



అవినీతి బిఆర్ఎస్ ప్రభుత్వానికి అంతిమ ఘడియలు
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయ చందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్

అవినీతి అక్రమాలలో కూరుకపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.విజయ చందర్ రెడ్డి అన్నారు సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొమ్ము మాది సోకు బిఆర్ఎస్ ప్రభుత్వానిదని వారి తీరుపై మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకంలో నూతన గ్రామ పంచాయతీలకు నిధులు ఇస్తే కెసిఆర్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జేబులోంచి ఇచ్చినట్టు చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులతోనే పెద్దాపూర్ గ్రామపంచాయతీ నిర్మాణం జరిగిందని అన్నారు.జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ఆత్మకూర్ మండల కేంద్రానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల,30 పడకల ఆసుపత్రి ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు.పూర్తిగా విద్య,వైద్య రంగాలలో వెనుకబడిపోయిందని అన్నారు. మండల కేంద్రంలోని ఊరు మధ్య కాలువ నాసిరకంగా పోస్తున్నారని ముందే చెప్పిన డి.ఈ లింగారెడ్డి,కాంట్రాక్టర్ ఒదెల రమేష్ పట్టించుకోకుండా పోస్తే 3 నెలలకే కూలిపోయిందని మండిపడ్డారు. వెంటనే అధికారులను సస్పెండ్ చేసి కాంట్రాక్టర్ రమేష్ లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో ఎక్కడ డబుల్ బెడ్రూమ్ లు నిర్మించారని అప్పుడు 7 లక్షలు, ఇప్పుడు గృహలక్ష్మికి 3 లక్షలు ఇస్తే అందులో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 2,20,000 ఇస్తుందని కేవలం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది 80 వేలేన అని ప్రశ్నించారు. దళితులకు దళిత బంధు, బీసీలకు బీసీ బందు ఇవ్వకుండా మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలని.తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలు ఇంటింటికి అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి,జిల్లా నాయకులు కన్వీనర్ శ్రవణ్ కుమార్, ఓబీసీ జిల్లా కార్యదర్శి సముద్రాల రవి,మండల ఉపాధ్యక్షులు గట్టు వేణు,మండల కార్యదర్శులు రవ్వ శివప్రసాద్,భయ్య పైడి,ఓబిసి మండల అధ్యక్షులు వెల్దే సదానందం వార్డు సభ్యులు రేమిడి స్రవంతి మల్లారెడ్డి,వేముల సురేష్,పొదిల సారయ్య, భిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

కెయు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతిగా శ్రీనివాసరావు

నవతెలంగాణ-కెయు క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ నూతన విభాగాదిపతి ఆచార్య పి శ్రీనివాస రావు ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాస రావు ఉత్తర్వులు జారి చేసారు, ఆచార్య శ్రీనివాస రావు ప్రస్తుత విభాగ అధిపతి ఆచార్య టి యాదగిరి రావు నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు, ఆచార్య శ్రీనివాస రావు ఈ పదవీ లో 2 సంవత్సరాల కాలం పాటు ఉంటారు, ఆచార్య యాదగిరిరావు పదవీకాలం పూర్తి కావటం తో ఈ ఖాళి ఏర్పడింది, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య శ్రీనివాస రావును అబినందించారు.



దామెరలో మట్టి దందాను అరికట్టాలని వినతి



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని పులకుర్తి ,పసరుగొండ, ఊరుగొండ, లాదెళ్ల, దామెర గ్రామాల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా జరుగుతున్న మట్టి దందాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి తిరుపతి సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి ఘనులు, భూగర్భ శాఖ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏఈ రేఖకు వినతి పత్రం అందజేశారు. కొంతమంది అక్రమంగా డబ్బులు సంపాదించాల నే ఉద్దేశంతో ప్రభుత్వ అనుమతి లేకుండానే రాత్రికి రాత్రి జెసిబిలు టిప్పర్లతో మట్టిని తీస్తూ తరలిస్తూ దోచుకుంటున్నారని ప్రభుత్వ అధికారులు అనుమతి ఇచ్చారనే సాకుతో పరిమితికి మించి ఎలాంటి కొలతలు లేకుండానే మొరంను తోడుతూ ఓవర్ లోడు తో వాహనాల లో తరలిస్తున్నారని దీనితో మండలంలో గల గ్రామాల్లోని రోడ్లు పూర్తిగా పాడైపోతున్నాయని కొంతమంది అక్రమంగా సంపాదించాలనే ఉద్దేశంతో రాత్రివేళలో ఎలాంటి అనుమతులు లేకున్నా మొరము తీస్తున్నారని అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కుడా ద్వారా యాక్షన్ చేయుటకు కుట్ర



నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండలో పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అధ్వర్యంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా)ద్వారా వేలం వేయుటకు కుట్ర జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యులు బక్క జడ్సన్ ఆరోపించారు.సోమవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిసర ప్రాంతాలను కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి సభ్యులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ చైర్మన్ బక్క జడ్సన్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హనుమకొండ మరియు న్యూ శాయంపేటలో నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయి ఏండ్లు గడుస్తున్న అధికారులు రాజకీయ నాయకులు లబ్దిదారులకు పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తుండడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. వినయ్ భాస్కర్ కూడా అధికారులతో యాక్షన్ వేయించుటకు కుట్రలు చేస్తున్నట్లు తెలిసిందని గతంలో 11మంది తహసిల్దార్ల మరియు ఆర్డీవో అదేవిధంగా ఆనాటి కలెక్టర్ వాకాటి కరుణ పర్యవేక్షణలో పేదలకు పంచడానికి అప్పుడే జాబితాను తయారు చేసి ఉన్నప్పటికీ గత సుమారు ఐదు సంవత్సరాలుగా పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వకుండా జాప్యం చేస్తూ కుట్రపూరితంగా కూడా అధికారుల ద్వారా యాక్షన్ చేసి ప్రభుత్వం సొమ్ము చేసుకునే విధంగా కుట్ర చేస్తున్నట్లు బక్క జడ్సన్ ఆరోపించారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో ప్రజలు ఒకసారి స్వర్గీయ దాస్యం ప్రణయ్ భాస్కర్ కు అవకాశం ఇచ్చి ఆ తర్వాత నాలుగు పర్యాయాలు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ను ఇక్కడి ప్రజలు నమ్మి గెలిపించార ని అభివద్ధి చేస్తారని నమ్మితే పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరినీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉద్యమకారునిగా, ఈ నియోజకవర్గంలో ఉన్న పేదలతో కార్మిక నాయకునిగా, కళాకారకాల వేషాధారణతో పదవిలో కొనసాగుతున్నాడే తప్ప వారి సంక్షేమం కోసం అభివద్ధి కోసం పట్టించుకోకపోవడం హనుమకొండ న్యూ శాయంపేట లో నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను చూస్తే అర్థమవుతుందని బక్క జడ్సన్ అన్నారు. ప్రస్తుతం హనుమకొండలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను చూస్తే శిథిలావస్థకు చేరుకొని ఉన్నాయని చెట్ల పొదలతో పుట్టలతో పూర్తిగా శిథిలావస్థకు చేరుకునే పరిస్థితిలో ఉన్నట్లు ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆనుకొని నిరుపేదలు నేటికీ వర్షంలో తడుస్తూ, ఎండలకు ఎండుతూ, చలిలో వణుకుతూ వారి జీవనం దుర్భర పరిస్థితులతో కొనసాగిస్తున్నారని బాధను వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కు చిత్తశుద్ధి లేదని బక్క జడ్సన్ అన్నారు. ఇప్పటికైనా వెంటనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మరియు కాలోజీ కళాక్షేత్రం నిర్మాణం ఒకేసారి ప్రారంభిస్తే స్వాగతిస్తామని త్వరలో కాలోజీ కళాక్షేత్రం ప్రారంభించుటకు రాష్ట్ర మంత్రి కేటీఆర్ రామారావు వస్తున్న సందర్భంగ నైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు ఇవ్వాలని బక్క జడ్సన్ డిమాండ్ చేశారు.

నేడు గోపనపల్లిలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని గోపనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేడు(మంగళవారం) ఉ దయం 7.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తెలంగాణ కార్మిక శాఖ సి ఎస్సి హెల్త్ కేర్ ఆధ్వర్యం లో తెలంగాణ కార్మిక శాఖ కింద నమోదిత కార్మికుల కోసం నేడు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా కో ఆర్డినేటర్ సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు.కార్మికులు వారి యొక్క లేబర్ రిజిస్ట్రేషన్ కార్డ్‌ని క్యాంపు సైట్‌కి తీసుకురావాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం 9573760003 నెంబర్ కు ఫోన్ చేయగలరని,లేబర్ కార్డు ఉన్న వారికి మాత్రమేనని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.

లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని పులిగిల్ల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమన్నీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం పులిగిల్ల గ్రామ యాదవులకు 12యూనిట్ల గొర్రెలను సర్పంచ్ పాలకుర్తి సదానందం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘము అధ్యక్షులు ఈశ్వరయ్య, వెటర్నరీ డాక్టర్ వినయ్, వెటర్నరీ అసిస్టెంట్ కసాగాని రవీందర్, వార్డ్ సభ్యులు దద్దు శ్రీను, బొమ్మనబోయిన తిరుపతి, వంగ సుధాకర్, చేపూరి అశోక్, గ్రామపంచాయతీ కార్యదర్శి నరసింగం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని గాడిపెల్లి సంగమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు సోమవారం మతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీకాంత్, బొట్ల కొమురయ్య కాసర్ల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.